నేటి నిజం

తెలుగు దినపత్రిక

website:www.netinijam.com

E-mail : netinijam93@gmail.com

ముఖ్యమంత్రులతో నేడు ప్రధాని వీడియోకాన్ఫరెన్స్

న్యూఢిల్లీ, ఏప్రిల్ 26:దేశంలో ఇటీవల కరోనా కేసులు పెరుగుతున్నాయి. వరుసగా రెండువేలకుపైగా కొత్త కేసులు రికార్డవుతున్నాయి. ఢిల్లీతో పాటు పలు రాష్ట్రాల్లో కేసుల సంఖ్య పెరుగుతున్నది. ఈ నేపథ్యంలో కొవిడ్ పరిస్థితిపై ప్రధాని నరేంద్ర మోదీ బుధవారం ముఖ్యమంత్రులతో వీడియోకాన్ఫరెన్స్ నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు. భారత్‌లో కొవిడ్ పరిస్థితులను తెలుసుకోవడంతోపాటు రాష్ట్రాల ప్రభుత్వాలు తీసుకుంటున్న, తీసుకోవాల్సిన జాగ్రత్తలు, చర్యలపై చర్చించనున్నట్లు అధికారవర్గాలు పేర్కొన్నాయి. పలు రాష్ట్రాల్లో పెరుగుతున్న కేసులు ఇటీవల పెరుగుతున్నాయి. ఈ తరుణంలో దేశవ్యాప్తంగా ఫోర్త్‌వేవ్‌పై భయాందోళనలు నెలకొన్నాయి.

ఈ పరిస్థితుల్లో ఢిల్లీ, పంజాబ్, హర్యానా, ఉత్తరప్రదేశ్, కర్నాటక ప్రభుత్వాలు తప్పనిసరిగా మాస్క్ ధరించాలని ఆదేశించాయి. అలాగే బహిరంగ ప్రదేశాల్లో సామాజిక దూరం పాటించాలని చెప్పారు. ఇదిలా ఉండగా.. దేశంలో గత 24 గంటల్లో కొత్తగా 2,483 కొవిడ్ కేసులున్నాయి. ప్రస్తుతం యాక్టివ్ కేసులు 15,636కు పెరిగాయి. మరో వైపు డ్రగ్ కంట్రోలర్ జనరల్ ఆఫ్ ఇండియా పిల్లలకు సంబంధించిన మూడు టీకాలకు అత్యవసర వినియోగ అధికారం ఇచ్చింది. భారత్ బయోటెక్ కొవాగ్జిన్, బయోలాజికల్-ఈ కార్బెవాక్స్, జైడస్ క్యాడిలా జైకోవ్-డీ 12 టీకాలకు అత్యవసర వినియోగ అనుమతులు జారీ చేసింది. దీంతో వ్యాక్సినేషన్ మరింత వేగవంతంకానున్నది.

హైదరాబాద్ బుధవారం 27-4-2022 RNI No.52865/93·Postal No\.H/SD/258/2020-2022 ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 సంపుటి :28 సంచిక: 216 పేజీలు:4 వెల: రూ.1/-

3 మల్టీ సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రులకు సీఎం కేసీఆర్ భూమిపూజ

హైదరాబాద్, ఏప్రిల్ 26: రాజధాని హైదరాబాద్ నగరంలోని కొత్తపేట(ఎల్బీనగర్), ఎర్రగడ్డ చెస్ట్ హాస్పిటల్(సనత్ నగర్), అల్వాల్‌లో మల్టీ సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రులకు ముఖ్యమంత్రి కేసీఆర్ భూమి పూజలు చేశారు. ఈ కార్యక్రమాల్లో మంత్రులు హరీశ్‌రావు, మహముద్ అలీ, వేముల ప్రశాంత్ రెడ్డి, తలసాని శ్రీనివాస్ యాదవ్, మల్లారెడ్డి, సబితా ఇంద్రారెడ్డి, ఎమ్మెల్యేలు మాగంటి గోపీనాథ్, సుధీర్ రెడ్డి, మైనంపల్లి హన్మంత్ రావు, వివేకానంద గౌడ, కాలేరు వెంకటేశ్, సాయన్న, రాజ్యసభ సభ్యులు కే కేశవరావు, జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల్ విజయలక్ష్మితో పాటు పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

ఈ మూడు ఆస్పత్రుల్లో స్పెషాలిటీ, సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు అందుతాయి. వైద్య విద్య కోసం పీజీ స్పెషాలిటీ, సూపర్ స్పెషాలిటీ సీట్లు, నర్సింగ్, పారా మెడికల్ కాలేజీలు కూడా అందుబాటులోకి రానున్నాయి. ఒక్కో టిమ్స్‌ను 1000 బెడ్ల సౌకర్యంతో నిర్మించనున్నారు. ప్రతి ఆస్పత్రిలో 26 ఆపరేషన్ థియేటర్లు, 300 ఐసీయూ బెడ్స్‌తో పాటు ఆక్సిజన్ సౌకర్యం అందుబాటులోకి రానుంది.

మూడు.. పిల్లల కొవిడ్ టీకాలకు డీసీజీఐ ఆమోదం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 26: దేశంలో కరోనా కేసులు మధ్య డీసీజీఐ (ఆఅఉఏ) కీలక నిర్ణయం తీసుకున్నది. ఇప్పటికే వ్యాక్సినేషన్ సాగుతుండగా.. పిల్లలకు సంబంధించిన టీకాల పంపిణీని వేగవంతం చేసేందుకు చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా మంగళశారం మూడు వ్యాక్సిన్లకు అత్యవసర వినియోగం కింద అనుమతి ఇచ్చింది. ఇందులో భారత్ బయోటెక్ కొవాగ్జిన్, జైడస్ క్యాడిలా జైకోవ్ డీ, బయోలాజికల్-ఈ కార్బెవాక్స్ టీకాలున్నాయి. టీకాలు 5-12, 6-12 సంవత్సరాల మధ్య పిల్లలకు వేయనున్నారు. ఇప్పటికే మార్చి 16 నుంచి కోవిడ్‌కు వ్యతిరేకంగా 12-14 సంవత్సరాల పిల్లలకు టీకా వేస్తున్న విషయం తెలిసిందే.

6-12 ఏళ్ల పిల్లలకు కొవాగ్జిన్ టీకా

డ్రగ్స్ కంట్రోలర్ జనరల్ ఆఫ్ ఇండియా (ఆఅఉఏ) 6-12 సంవత్సరాల మధ్య పిల్లల కోసం భారత్ బయోటెక్ కోవాక్సిన్‌కు అత్యవసర వినియోగానికి అనుమతి ఇచ్చింది. ఈ సందర్భంగా పలు షరతులు విధించింది.

టీకాల పంపిణీ మొదలైన తర్వాత రెండు నెలల పాటు ప్రతి 15రోజులకోసారి భద్రతా డేటాను అందించాలని డీసీజీఐ భారత్ బయోటెక్‌ను ఆదేశించింది. ఆ తర్వాత ఐదు నెలల వరకు నెలకోసారి డేటా సమర్పించాలని ఆదేశించినట్లు సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి. గత సంవత్సరం ప్రారంభంలో డీసీజీఐ 12-18 ఏళ్ల సంవత్సరాల మధ్య వారికి కొవాగ్జిన్ టీకా వేసేందుకు అత్యవసర వినియోగ అనుమతి జారీ చేసింది.

12+ వారి కోసం జైకోవ్-డీ వ్యాక్సిన్

ప్రపంచంలోనే మొట్టమొదటి డీఎన్ఏ ? ప్లాస్మిడ్ ఆధారిత వ్యాక్సిన్ జైకోవ్ డీ. టీకాను అహ్మదాబాద్‌కు చెందిన జైడస్ క్యాడిలా రూపొందించింది. 12 సంవత్సరాలుపైబడిన వారందరికీ టీకా వేసేందుకు డ్రగ్ కంట్రోలర్ జనరల్ ఆఫ్ ఇండియా అత్యవసర వినియోగ అధికారం ఇచ్చింది.

ఈ టీకా మూడు డోసులు కాగా.. సూది లేకుండానే టీకాను ప్రత్యేక పరికరం సహాయంతో వేయనున్నారు. ఇదిలా ఉండగా.. వ్యాక్సిన్‌ను రెండు నుంచి నాలుగు డిగ్రీల సెల్సియస్ వద్ద నిల్వ చేయొచ్చు. కోల్డ్ చైన్లు అవసరం లేదు. దేశవ్యాప్తంగా మారుమూల ప్రాంతాలకు సులభంగా రవాణా చేయొచ్చు. టీకా తయారీకి బయోటెక్నాలజీ ఇండస్ట్రీ రీసెర్చ్ అసిస్టెన్స్ కౌన్సిల్ (ఃతినీబివఇఫ్ఫనినీశ్రీనీనఎ ఎనిటబీబబితీఎ ఖీవబవజీతీఇఫ్ఫ ంబబతిబబిజీనిఇవ అనీబీనిఇతిశ్రీ) ఆధ్వర్యంలో నేషనల్ బయోఫార్మా మిషన్ (ఔఓ) సహాయం అందించింది.

5-12 సంవత్సరాల పిల్లల కోసం కార్బెవాక్స్ టీకా..

బయోలాజికల్-ఈ తయారు చేసిన కార్బెవాక్స్ టీకాకు డీసీజీఐ అనుమతి ఇచ్చింది. టీకా 5-12 సంవత్సరాల మధ్య పిల్లలకు అందుబాటులోకి రానున్నది. భారత్‌లో తయారైన తొలి స్వదేశీ ఆర్‌బీడీ టీకా కార్బెవాక్స్. ఇది రిసెప్టర్ బైండింగ్ డొమైన్ (ఖీఃఆ) ప్రోటీన్ సాంకేతికపై తయారు చేసిన టీకా ఇది. ఇప్పటికే కంపెనీ తయారు చేసిన ఈ టీకాకు గతేడాది డిసెంబర్ 28న పెద్ద వయస్సు వారికి వేసేందుకు అత్యవసర వినియోగానికి అనుమతి ఇచ్చింది. ఇదిలా ఉండగా.. దేశవ్యాప్తంగా టీకా డ్రైవ్ కొనసాగుతున్నది. ఇప్పటి వరకు టీకా డ్రైవ్‌లో 187.95కోట్ల డోసులు వేసినట్లు వేసినట్లు కేంద్ర ఆరోగ్యమంత్రిత్వ శాఖ వివరించింది.

చరిత్రలో నేటినిజం

కం॥ ప్రగతిపథమున నటనములో
సగటు మన్నుల దాకి యైన "జోరా సెహగల్"
గగనమ పట్టిన నటిగా
జగమున జిఖ్యాతి నొందె సాగించి కళిసినే!!

(ఏప్రిల్ 27 సీనియర్ నటి జోరాసోహగల్ జయంతి..)

-రాధశ్రీ

సెల్: 9494481210

పేదరికంతో ప్రజలు వైద్యానికి దూరం కాకూడదు : సీఎం కేసీఆర్

హైదరాబాద్, ఏప్రిల్ 26:వైద్య విధానాన్ని పటిష్టపరిచే లక్ష్యంతో ముందుకెళ్తున్నామని రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు అన్నారు. మంగళవారం గచ్చిబౌలి, ఎల్బీనగర్, సనత్‌నగర్, అల్వాల్‌లో టిమ్స్ ఆసుపత్రులకు భూమిపూజ చేశారు. అనంతరం అల్వాల్‌లో ఏర్పాటు చేసిన సభలో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవిష్యత్‌లో కరోనాలాంటి మహమ్మారిలాంటి వైరస్‌లు వస్తాయని నిపుణులు చెప్పారని సీఎం కేసీఆర్ పేర్కొన్నారు. మరి ఏం చేయాలంటే ఒక రాష్ట్రం గానీ, దేశం గానీ, ఒక నగరం గానీ ఎవరికైతే పటిష్టమైన వైద్య వ్యవస్థ ఉంటదో వారు తక్కువ నష్టం బయటపడుతారనీ, వ్యవస్థ బాగా ఉండదో వాళ్లు నష్టాలకు గురై లక్షల మంది చనిపోతారని చెప్పారన్నారు. వైరస్‌లను మొత్తం మెకానిజం ప్రపంచంలో లేదని, కంట్రోల్ చేసే వైద్య విధానం ఉందన్నారు.

వైద్య విధానాన్ని పటిష్టం చేసే విధానంలో మన రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుందని, మానవీయకోణంతో చాలా కష్టపడి.. పోరాడి.. ఆరుదశాబ్దాలు కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ కాబట్టి.. దీన్ని అన్ని రకాలుగా, అన్ని రంగాల్లో పటిష్ట పరిచేందుకు సరైన పద్ధతుల్లో ముందుకు తీసుకెళ్తున్నాం. ఈ రోజు మిగతా పార్టీలన్నీ రాష్ట్రవ్యాప్తంగా రాజకీయ సభలు జరుపుతున్నాయని, మనం మాత్రం కంటోన్మెంట్ సికింద్రాబాద్‌లో ఆరోగ్యానికి సంబంధించిన సభ పెట్టుకున్నామన్నారు. ప్రభుత్వ దవాఖానాల్లో ఎవరు చనిపోయినా వారింటికి తీసుకెళ్లేలా వాహనాలు ఏర్పాటు చేశామని, 50, 60 వాహనాలను ఏర్పాటు చేయాలని సీఎస్‌కు ఆదేశాలిచ్చినట్లు పేర్కొన్నారు.

వైద్య విధానాన్ని పటిష్ట పరిచే లక్ష్యంతో ముందుకెళుతున్నామని, పేదరకం కారణంగా ప్రజలు వైద్యానికి దూరం కాకూడదని, హెచ్ఎండీఏ పరిధిలో 1.64కోట్ల జనాభా ఉందని సీఎం కేసీఆర్ అన్నారు. గాంధీ, ఉస్మానియా కాకుండా మరో నాలుగు ఆసుపత్రులు ఉండాలని నిర్ణయించామని, అన్ని రకాల వైద్య పరీక్షలు, శస్త్ర చికిత్సలు ప్రజలకు అందుతాయన్నారు. అల్వాలలో మహిళల ప్రసూతి వింగ్ ఏర్పాటు చేస్తామని సీఎం కేసీఆర్ ప్రకటించారు. ఈ మేరకు వైద్యశాఖకు సూచనలు చేశారు. హైదరాబాద్ నలుమూలలా వైద్యసేవలు ఉచితంగా అందుతాయని, హైదరాబాద్‌లో అరువేల పడకల ఆక్సిజన్ సౌకర్యం ఉందన్నారు. 1500 వరకు ఐసీయూ బెడ్స్ ఉండేలా ఆసుప్రతుల నిర్మాణం జరుగుతుందన్నారు. దోపిడీకి గురికాకుండా పేదలు ప్రభుత్వ దవాఖానాల్లో వైద్యసేవలు పొందాలన్నారు.

కులమతాల పేరుతో చిల్లర రాజకీయాలు : సీఎం కేసీఆర్

మతం, కులం పేరిట కొందరు చిల్లర రాజకీయాలు చేస్తున్నారంటూ సీఎం కేసీఆర్ మండిపడ్డారు. మంగళవారం సీఎం కేసీఆర్ నగరంలోని మూడు సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులకు భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా అల్వాల్‌లో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో పాల్గొని మాట్లాడారు. 'గతంలో ఏం జరిగిందో.. రాష్ట్రం వచ్చిన తర్వాత ఏం జరుగుతుందో మనందరం కూడా చూస్తున్నాం. అందరూ అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉన్నది. కొందరు మతం మీద, కొందరు కులంపేరు మీద చిల్లరమల్లర రాజకీయాలు కోసం ప్రయత్నాలు చేస్తున్నారు' అని మండిపడ్డారు.

ఆ క్యాన్సర్ మనకు పట్టుకుంటే చాలా ప్రమాదమే..

'దేశం అన్ని మతాలను, అన్నీ కులాలను సమాంతరంగా ఆదరించే గొప్ప భారతదేశం. దీన్ని చెడగొట్టుకుంటే, ఈ సామరస్య వాతావరణం చెడిపోతే మనం ఎటుకాకుండా పోతాం. ఒకసారి ఆ క్యాన్సర్ జబ్బు మనకుపట్టుకుంటే చాలా ప్రమాదంలో పడిపోతాం. ఈ రోజు అనేక విషయాలు ఇవాళ పేపర్లలో చూస్తున్నరు. పలాన వాళ్ల షాపులో పువ్వులు కొనద్దు.. పలాన వారి షాపులో ఇది కొనద్దు.. అది కొనద్దని చెబుతున్నరు దీనిపై ప్రజలు ఆలోచన చేయాలి. మన భారతీయులు 13కోట్ల మంది విదేశాల్లో పనిచేస్తున్నరు. ఒక వేళ వారందరినీ ఆ ప్రభుత్వాలు తిరిగి పంపిస్తే వాళ్లందరికీ ఉద్యోగాలు ఎవరివ్వాలి. ఎవరు సాదాలి? అని ప్రశ్నించారు.

ఫార్మాసిటీని తేబోతున్నాం..

'హైదరాబాద్‌లో దాదాపు రూ.2.30లక్షల కోట్ల పెట్టుబడులు సాధించాం ఏడేళ్లలో. సుమారు 10, 15లక్షల మంది పిల్లలకు ఆ ఫ్యాక్టరీల్లో ఉద్యోగాలు దొరికినయ్. రేపు హైదరాబాద్‌లో సిటీలో 14వేల ఎకరాల్లో ప్రపంచంలోనే ఎక్కడా లేనటువంటి ఫార్మా యూనివర్సిటీతో పాటు ఫార్మాసిటీ తేబోతున్నాం. జీనోమ్‌వ్యాలీలో తయారవుతున్న వ్యాక్సిన్లతో ప్రపంచానికే రాజధానిగా ఉన్నాం. ప్రపంచంలోనే 33శాతం టీకాలు తయారీ కేంద్రం హైదరాబాద్.

దేశ విదేశాలకు చెందిన వారంతా ఇక్కడ ఫ్యాక్టరీలు పెడుతున్నారు. హైదరాబాద్‌కు పోతే విమానం దిగినా.. రైలు దిగినా.. బస్సు దిగినా ప్రశాంతంగా ఉంటది. బాగుంటది.. ఇక్కడ రకాల భోజనం దొరుకుతుందని.. అన్ని భాషలు మాట్లాడే వాళ్లుంటరు.. అందరు కలిసిబతుకుతున్నరంటే ఎవరైనా వస్తురు కానీ.. కత్తులు పట్టుకుంటరు.. తుపాకులు పట్టుకుంటరు.. 144 సెక్షన్ ఉంటదని, కర్ఫ్యూ ఉంటనీ, తన్నుకుంటరంటే ఎవరైనా వస్తారా?' అంటూ సీఎం కేసీఆర్ మండిపడ్డారు.

కొట్లాటలు.. 144 సెక్షన్‌లుంటే పెట్టుబడులు వస్తాయా?

'సామరస్యం, శాంతి ఉంటే, లా అండ్ ఆర్డర్ బాగుంటే, మన పోలీసుశాఖ బాగా పని చేస్తే కొత్తగా వెల్లువలా పెట్టుబడులు వస్తయ్. పరిశ్రమలు తరలివస్తయ్.. జీవనం దొరుకుతదని, ఉద్యోగాలు, ఉపాది దొరుకుతయ్. పొద్దున లేస్తే కులం పేరుమీదనో, మతం పేరుమీదనో కాట్లాటలు, కొట్లాటలుంటే, ఫైరింగ్‌లుంటే ఎవరూ రారు. అని మన కాళ్లు మనం నరుక్కున్నట్లుంటది. తెలంగాణ బిడ్డగా.. ఈ రాష్ట్ర ముఖ్యమంత్రిగా, దేశ రాజకీయాల్లో సీనియర్ నాయకుడిగా ప్రజలకు చెప్పాల్సిన బాధ్యత ఉన్నది. కాబట్టి అటువంటి క్యాన్సర్‌ను మన వద్ద తెచ్చుకోవద్దు. చాలా అప్రమత్తంగా ఉండాలి. తాత్కాలికంగా గమ్మతి అనిపిస్తదని, అప్పటికప్పుడు మజా అనిపిస్తది.

కానీ శాశ్వతంగా మన ప్రయోజనాలు దెబ్బతింటయ్. ఎట్టి పరిస్థితుల్లో అటువంటి సంకుచిత ధోరణలకు తెలంగాణ ఆస్కారం ఇవ్వొద్దు. మనం కొత్తగా ఏర్పడిన రాష్ట్రం. దేశంలో చాలా పెద్ద రాష్ట్రాలున్నాయి. మహారాష్ట్ర, తమిళనాడు, కర్నాటక, గుజరాత్‌లు ఎప్పటి నుంచో రాష్ట్రాలుగా ఉన్నాయ్. వాటన్నింటిని అదిగమించి రాష్ట్ర తలసరి ఆదాయంలో దాటిపోయాం. సంపద సృష్టిస్తూ పేదలకు పంచుతున్నాం. ఇవాళ రూ.2016 ఏ రాష్ట్రంలో ఇవ్వరు. ప్రధానిమంత్రి గుజరాత్ రాష్ట్రంలో రూ.500, రూ.600 ఇస్తున్నరు. దివ్యాంగులకు రూ.3016 ఎక్కడా ఇవ్వడం లేదు. ఆడపిల్లల పెండ్లి జరిగితే రూ.1,00,116 ఇచ్చే సంప్రదాయం తెలంగాణలో తప్పా భారతదేశంలో ఏ రాష్ట్రంలో లేదు' అని స్పష్టం చేశారు.

ప్రధాని సొంత రాష్ట్రం గుజరాత్‌లో రోడ్లపైకి రైతులు..

'ఏడేళ్ల కిందట ఎటువంటి కరెంటు గోసలుండెనో తెలుసు. ఇవాళ మన వద్ద కరెంటు పోతే వార్త.. ఇండియాలో కరెంటు ఉంటే వార్త.. ఇది వాస్తవం. ప్రధాని సొంత రాష్ట్రం గుజరాత్‌లో రైతులు రోడ్లపైకి వచ్చి పోరాటాలు చేస్తున్నారు. ఏడేళ్ల కిందట పుట్టిన తెలంగాణలో రాత్రింభవళ్లు కష్టం చేసి తిప్పలు పడితే.. ఈ రోజు బ్రహ్మాండంగా 24 గంటలు కరెంటు అన్నిరంగాలకు ఇచ్చుకుంటున్నాం. ఎండకాలం వచ్చిందంటే ఎమ్మెల్యేల చావుకొచ్చేది. భయంకరమైన పరిస్థితులు. ఏ మూలకు పోయినా బిందెల ప్రదర్శనలు, ధర్నాలు, నిరసనలు, రాస్తారోకోలు జరిగేవి. ఇవాళ తెలంగాణ బిందెల ప్రదర్శన రద్దయ్యింది. మిషన్ భగీరథ పుణ్యమాని బ్రహ్మాండంగా మంచినీళ్ల కొరత తీర్చుకున్నాం. కాళేశ్వరం, పాలమూరు వఢకాలు చేసుకొని సాగునీరులో బ్రహ్మాండంగా ముందుకెళ్తున్నాం. ధ్యానం పండించడంలో నెంబర్ వన్ స్థాయికి ఎదుగుతున్నాం' అని సీఎం కేసీఆర్ పేర్కొన్నారు.

ఇకపై విద్యా, వైద్యంపై దృష్టి

'ప్రభుత్వం ఇకపై వైద్యం, విద్యపై దృష్టి సారిస్తుంది. రాబోయే రోజుల్లో మరిన్ని గురుకుల పాఠశాలలు పెరగాలి. 33 మెడికల్ కాలేజీలు అన్ని జిల్లాకేంద్రంలో ప్రభుత్వంరంగంలో ఏర్పాటు చేసుకుంటున్నాం. ఎక్కడికక్కడే విద్య, వైద్యసేవలు పేదల ప్రజలకు అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది. ఇవన్నీ చేయగలిగినామంటే, మహా మహా రాష్ట్రాలను దాటి ముందుకు పోగలుగుతున్నమంటే.. దేశంలో ఏ రాష్ట్రం ఇవ్వనటువంటి కరెంటు ఇస్తున్నామంటే మీరిస్తున్న మద్దతు.

మీరిచ్చే దీవెన, మీరిచ్చే ఆశీస్సులు.. బలమే. మీ దీవెన ఇదే విధంగా కొనసాగాలే. పటిష్టంగా తెలంగాణ పచ్చబడాలే.. ఇంకా ముందుకెళ్లాలే.. దేశానికే తలమానికంగా ఉండేలా రాష్ట్రం తయారు కావాలి. దాని కోసం ఎంత ధైర్యంగానైనా ముందుకుపోతాం. ఎవరితోనైనా పోరాడుతాం. ఈ దుష్ట శక్తుల బారి నుంచి ఎప్పటికప్పుడు రాష్ట్రాన్ని కాపాడుకుంటూ అన్ని వర్గాల ప్రజలను కడుపులో పెట్టుకొని చూసుకుంటాం' అని సీఎం కేసీఆర్ తెలిపారు.

పార్టీ శ్రేణులంతా జెండాపండుగలో పాల్గొనాలి : కేటీఆర్

హైదరాబాద్, ఏప్రిల్ 26: టీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా పార్టీ శ్రేణులు జెండాపండుగలో పాల్గొనాలని ఐటీ పురపాలకశాఖ మంత్రి, టీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపునిచ్చారు. టీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, పార్టీ జిల్లా అధ్యక్షులు, పార్టీ జనరల్ సెక్రెటరీలతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి గ్రామంలో గ్రామ కమిటీ, సర్పంచ్, ఎంపీటీసీ, రైతు బంధు కమిటీ సభ్యులు, ఇతర ప్రజాప్రతినిధులు అంతా కలిసి గ్రామంలోని పార్టీ శ్రేణులతో అందరినీ కలుపుకొని ఈ జెండా పండుగ కార్యక్రమాన్ని నిర్వహించాలన్నారు. ఉదయం 9గంటలకు తెలంగాణలో ఉన్న అన్ని గ్రామాల్లో టీఆర్ఎస్ పార్టీ జెండా ఎగరాలనీ, దీంతోపాటు పట్టణాల్లోని బస్తీలు వార్డ్ కమిటీల ఆధ్వర్యంలో జెండాలు ఎగురవేయాలని సూచించారు.

జెండా పండుగకు సంబంధించి అవసరమైన అన్ని ఏర్పాట్లను ఇవాళ సాయంత్రం వరకు పూర్తి చేసుకోవాలన్నారు. ప్రస్తుతం జరుగుతున్న కార్యక్రమం పార్టీ ప్రతినిధుల కార్యక్రమం అనే విషయాన్ని మనం నియోజకవర్గాల్లో ఉన్న ప్రజాప్రతినిధులకు పార్టీ శ్రేణులకు తెలియజేయాల్సిన బాధ్యత మనపైనే ఉందన్నారు. కేవలం పార్టీ పంపించిన పాస్ ఉన్న వారికి మాత్రమే ఆహ్వానం ఉన్నదన్న విషయాన్ని అందరూ గమనించాలన్నారు. ఇప్పటి నుంచే పార్టీ నిర్దేశించిన ప్రతినిధులకు పానులు అందినవో, లేవో చెక్ చేసుకోవాల్సిన బాధ్యత ఎమ్మెల్యేలపైన ఉందని.. ఈ అంశానికి సంబంధించి ఎక్కడైనా ఇబ్బందులు ఉంటే వెంటనే పార్టీని సంప్రదించాలన్నారు. దీంతోపాటు సరైన సమయానికి రేపు 9 గంటలకు సభ ప్రాంగణానికి చేరుకునేందుకు అవసరమైన రవాణా, వాహన సదుపాయాలకు సంబంధించి కూడా ఏర్పాట్లను ఒకసారి పర్యవేక్షించాలని ఆదేశించారు.

తెలంగాణ వ్యతిరేకులను నేలకేసి కొడుతాం : మంత్రి నిరంజన్ రెడ్డి

హైదరాబాద్, ఏప్రిల్ 26:రాష్ట్ర ప్రయోజనాలను దెబ్బతీస్తోన్న తెలంగాణ వ్యతిరేకులను సరైన సమయంలో నేలకేసి కొడుతామని వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్ రెడ్డి స్పష్టం చేశారు. తెలంగాణ భవన్‌లో మంత్రి నిరంజన్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. గుజరాత్ ఏర్పడి 62 ఏండ్లైనా కరెంట్ కష్టాలున్నాయి. ఎనిమిదేండ్లలో తెలంగాణలో 24 గంటల విద్యుత్ అందిస్తున్నాం. సంక్షేమం మీద అత్యధికంగా ఖర్చు చేస్తున్న రాష్ట్రం తెలంగాణ మాత్రమే అని స్పష్టం చేశారు. తెలంగాణలో అమలవుతున్న సంక్షేమ పథకాలు దేశంలో ఎక్కడా లేవన్నారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ఇలాంటి పథకాలు లేవని స్పష్టం చేశారు. ఆకర్షణీయ నినాదాలు ఇవ్వడంలో బీజేపీ ఫస్ట్ ఉంటుందని నిరంజన్ రెడ్డి విమర్శించారు.

తెలంగాణకు ఇతర ఏ రాష్ట్రాలు దరిదాపుల్లో కూడా లేవని మంత్రి స్పష్టం చేశారు. తెలంగాణ ఏడేండ్ల సగటు ఆర్థిక వృద్ధిరేటు 11.7 శాతంగా ఉందన్నారు. భారతదేశం సగటు ఆర్థిక వృద్ధిరేటు 6 శాతమే అని తెలిపారు. తెలంగాణ జీఎస్‌డీపీలో వ్యవసాయ రంగందే 21 శాతం అని పేర్కొన్నారు. విద్యుత్ వినియోగంలో తెలంగాణ నంబర్ వన్‌గా ఉందన్నారు. ఐటీ, పెట్టుబడుల ఆకర్షణలో తెలంగాణనే ముందుందన్నారు. పెట్టుబడుల ఉపసంహరణ పేరుతో ప్రభుత్వ రంగ సంస్థలను అమ్మేస్తున్నారు. ప్రభుత్వ రంగ సంస్థలు అమ్మడం ద్వారా రిజర్వేషన్లు అందక నష్టపోతున్నారని తెలిపారు.

బీజేపీ నాయకులు అవగాహన లేకుండా మాట్లాడుతున్నారని నిరంజన్ రెడ్డి ధ్వజమెత్తారు. తెలంగాణ నుంచి కేంద్రానికి పన్నుల రూపంలో రూ. 3,65,791 కోట్లు చెల్లించామని గుర్తు చేశారు. కేంద్రం నుంచి హక్కు ప్రకారం తెలంగాణకు వచ్చింది రూ. 1,68,647 కోట్లు అని తెలిపారు. 2014లో జీడీపీలో 17.4 శాతం మ్యానుఫ్యాక్షరింగ్ సెక్టార్ ఉండేది. ఈ ఎనిమిదేండ్లలో మ్యానుఫ్యాక్షరింగ్ సెక్టార్ జీడీపీలో 14 శాతానికి పడిపోయిందన్నారు. మేకిన్ ఇండియా అట్టర్ ఫ్లాప్ అయిందన్నారు. ఐదు కోట్ల ఉద్యోగాల నుంచి 3 కోట్ల ఉద్యోగాలకు పడిపోయిందన్నారు.

దేశంలో 45 ఏండ్లలో ఎప్పుడూ లేనంతగా నిరుద్యోగం పెరిగిపోయిందన్నారు. 15 లక్షలకు పైగా కేంద్రంలో ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని తెలిపారు. మోదీ నియమించుకున్న ఆర్థికవేత్తలు తమ పదవులకు రాజీనామా చేస్తున్నారు. ఇప్పటికైనా మోదీ ఆత్మవిమర్శ చేసుకోవాలని సూచించారు.

రాష్ట్రానికి రావాల్సిన నిధులు, ప్రాజెక్టులు, విద్యాసంస్థలు, వర్సిటీల కోసం బండి సంజయ్ పాదయాత్ర చేస్తే బాగుంటుందని మంత్రి సూచించారు. కృష్ణా నదిలో వాటా ఇవ్వాలని యాత్ర చేయాలి. కాళేశ్వరం ప్రాజెక్టుకు ఏదైనా సాయం చేయాలని యాత్ర చేయాలి. రైతుబంధు, రైతుబీమా దేశ వ్యాప్తంగా అమలు చేయాలని యాత్ర చేయాలి. బండి సంజయ్‌కు ఉన్న అవగాహన గుండు సున్నా అని నిరంజన్ రెడ్డి తెలిపారు.

పది పరీక్షలకు 2,861 పరీక్ష కేంద్రాలు

..సర్వం సిద్ధం చేసిన అధికారులు

హైదరాబాద్, ఏప్రిల్ 26: కొవిడ్ నిబంధనలను అనుసరించే ఈ ఏడాది ఎస్సెస్సీ(పదో తరగతి) పరీక్షలను నిర్వహించనున్నారు. గతంలో పాటించిన నిబంధనలను ఈ ఏడాది సైతం అమలు చేయనున్నారు. ముఖ్యంగా సామాజిక దూరాన్ని తప్పనిసరిగా పాటించనున్నారు. ఈ నేపథ్యంలోనే పరీక్ష కేంద్రాల సంఖ్య భారీగా పెరిగింది.

ఈ ఏడాది 2,861 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయాలని అధికారులు నిర్ణయించారు. 2020లో 2,393 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయగా.. 2021లో కొవిడ్ ఉధృతి నేపథ్యంలో పరీక్షలను నిర్వహించలేదు. తాజా పరిస్థితుల దృష్ట్యా 468 పరీక్ష కేంద్రాలను పెంచారు. ఈ ఏడాది ఎస్సెస్సీ పరీక్షలకు 5.09 లక్షల విద్యార్థులు హాజరుకాబోతున్నారు. కాగా, మే 11 నుంచి 20 తేదీ వరకు పరీక్షలు జరుగనున్నాయి.

టీఆర్ఎస్ ప్లీనరీని విజయవంతం చేయండి : నామ నాగేశ్వరరావు..

న్యూఢిల్లీ, ఏప్రిల్ 26:తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీ 21వ వార్షికోత్సవం సందర్భంగా ఈ నెల 27న హైదరాబాద్, మాదాపూర్‌లోని హెచ్ఐసీసీలో ప్లీనరీ సమావేశాన్ని ఘన విజయం చేయాలని టీఆర్ఎస్ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం ఎంపీ నామ నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా నలుమూలన గులాబీమయం చేయాలని టీఆర్ఎస్ శ్రేణులకు సూచించారు. టీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని పార్టీ శ్రేణులు పండుగలా నిర్వహించాలని ఆయన చెప్పారు. మంగళవారం ఈ మేరకు ఎంపీ నామ నాగేశ్వరరావు ఒక ప్రకటన విడుదల చేశారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలో టీఆర్ఎస్ పార్టీ ఏర్పడి 21 ఏండ్లు పూర్తి చేస్తుకున్న సందర్భంగా ఈనెల 27న నిర్వహిస్తున్న పార్టీ ఆవిర్భావ వేడుకలను వైభవంగా చేపట్టాలన్నారు.

వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సూచనల మేరకు గ్రామంలో గ్రామ కమిటీ, సర్పంచ్, ఎంపీటీసీ, రైతు బంధు కమిటీ సభ్యులు, ఇతర ప్రజాప్

శ్రమశక్తితోనే సమగ్ర దేశాభివృద్ధి ..!

(28 ఏప్రిల్ 'ప్రపంచ విధి నిర్వహణలో భద్రత, ఆరోగ్య దినం'తో పాటు 'అంతర్జాతీయ కార్మికుల స్మారక దినం' సందర్భంగా)

ఐక్యరాసమితికి చెందిన 'ప్రపంచ కార్మిక సంస్థ' సౌజన్యంతో ప్రతి ఏటా 28 ఏప్రిల్ రోజున 'ప్రపంచ విధి నిర్వహణలో భద్రత మరియు ఆరోగ్య దినం'తో పాటు 'అంతర్జాతీయ కార్మికుల స్మారక దినం' జరుపుకోవడం ఆనవాయితీగా వస్తున్నది. ఈ రోజున కార్య క్షేత్ర సమస్యలు, అనారోగ్య కారకాలు, ఎదురయ్యే ప్రమాదాలు, నివారణ మార్గాలు, ప్రాణ రక్షణ శిక్షణలు, ఆత్మ రక్షణ చర్యలు, గాయాలకు సత్వర చికిత్సలు, విధుల్లో ప్రాణాలర్పించిన శ్రామికుల స్మారకార్థ కార్యక్రమాలు లాంటి పలు అంశాల పట్ల సంపూర్ణ అవగాహన కలిగేలా కార్యక్రమాలు చేపడతారు. 2003 నుంచి ఇలాంటి అత్యవసర కార్యక్రమాలను 'ప్రపంచ కార్మిక సంస్థ (వరల్డ్ లేబర్ ఆర్గనైజేషన్, ఐయల్ఓ)' ప్రతి ఏటా చేపడుతున్నది. ప్రపంచవ్యాప్తంగా ప్రతి రోజు 6,300 మంది శ్రామికులు విధులు నిర్వహిస్తూ ప్రమాదంలో లేదా తీవ్ర వ్యాధులతో మరణిస్తుండగా, ఏడాదికి 2.3 మిలియన్లు ప్రాణాలొదులుతున్నారు. ఏడాదికి దాదాపు 317 మిలియన్ల ప్రమాదాలు నమోదు అవుతున్నాయి. క్షేత్ర సంబంధ ప్రమాదాలు, వ్యాధులను తగ్గించే సదుద్దేశంతో పలు దేశాలు అవసర చర్యలు చేపట్టాలని 2017లో ప్రపంచ కార్మిక సంస్థ విజ్ఞప్తి చేసింది. 2030 నాటికి ప్రపంచ సుస్థిరాభివృద్ధి లక్ష్యాలు-17 సఫలం కావడానికి పేదరిక నిర్మూలన, భూగ్రహాన్ని కాపాడుకోవడం, ఆర్థిక ప్రగతి సాధనలకు చర్యలు చేపట్టాలి. 28 ఏప్రిల్ రోజున 'అంతర్జాతీయ కార్మికుల స్మారక దినం' కూడా జరుపుకోవడం పరిపాటిగా వస్తున్నది. 01 మే రోజున "కార్మిక దినం" జరుపుకోవడానికి కూడా ఏర్పాట్లు జరుగుతున్న సందర్భమిది.

కోవిడ్ మహమ్మారి ప్రభంజనకు ప్రభుత్వాలు, ఉద్యోగులు, శ్రామికులు, సాధారణ ప్రజానీకం అనేక సవాళ్ళను ఎదుర్కోవడంతో పాటు కార్యక్షేత్రంలో అసాధారణ అనారోగ్య పరిస్థితులను అనుభవిస్తున్నారు. వైరస్ సోకకుండా తగు జాగ్రత్తలు తీసుకుంటూ ఉద్యోగ శ్రామిక వర్గాల ఆరోగ్య పరిరక్షణ, భద్రతలకు సంబంధించిన పలు సమగ్ర చర్యలు తీసుకోవలసిన కనీస బాధ్యత యాజమాన్యాల మీద ఉంది. కార్య క్షేత్రంలో పని చేస్తున్న సిబ్బంది సంపూర్ణ ఆరోగ్య, భద్రతలకు సంబంధించిన చర్యలు తీసుకోవడానికి 'నేషనల్ అక్యుపేషనల్ సేఫ్టీ మరియు హెల్త్ సిస్టమ్'ను ఏర్పాటు చేసి కార్మిక, శ్రామిక, భద్రత, ఆరోగ్య పరిరక్షణకు సంబంధించిన పలు మార్గనిర్దేశకాలు విడుదల చేస్తూ, పటిష్టంగా అమలు అయ్యేలా చూడాల్సిన కర్తవ్యం ప్రభుత్వ, యాజమాన్యాల మీద ఉన్నది. ఉద్యోగ శ్రామిక వర్గాలు అంకితభావంతో పని చేస్తేనే దేశ ఆర్థిక ప్రగతి రథం సక్రమంగా సాగుతుంది. విపత్కర పరిస్థితుల్లో అత్యవసర సేవలు, పారిశ్రామిక ప్రగతి కొనసాగేలా చూడాలి. కరోనా అకాలంలో ఆరోగ్య పరిరక్షణ యజ్ఞంలో ప్రాణాలొడ్డి అమూల్య సేవలు అందిస్తున్న ఫ్రంట్ లైన్ వారియర్లను కాపాడుకోవలసిన కనీస బాధ్యత ప్రభుత్వాలతో పాటు మనందరి మీద ఉందని మరువరాదు.

మన అపార మానవ సంపదను కోవిడ్-19 లాంటి మహమ్మారుల నుంచి కాపాడుకుంటూ, ఆర్థిక పురోగమనాన్ని కొనసాగించాలి. ముఖ్యంగా ఉద్యోగ, శ్రామిక, కార్షక, కార్మిక వర్గాల మానసిక స్థైర్యాన్ని కాపాడాల్సి ఉంది. ప్రమాదాలను పసిగడుతూ, సంక్షోభాలను సమర్థవంతంగా ఎదుర్కొనే శిక్షణలు తీసుకుంటూ, ఆరోగ్య భద్రతలను కాపాడే వ్యవస్థలను ప్రతి సంస్థ/కార్యాలయం/పరిశ్రమ/వ్యాపార/వర్తక వర్గాలు వెంటనే నెలకొల్పాలి. క్షేత్ర స్థాయిలో జరిగే ప్రమాదాలను నివారించడం, వృత్తి సంబంధ వ్యాధులను అరికట్టడం, గాయపడిన వారికి సత్వర చికిత్సలు అందించడం, భవిష్యత్తు భద్రతా చర్యలను చేపట్టడం గూర్చిన అవగాహన చేపట్టాలి.

28 ఏప్రిల్ రోజున విధుల్లో ప్రాణాలర్పించిన శ్రామిక సోదరులకు ప్రగాఢ సానుభూతిని ప్రకటించే వేదికగా 'ప్రపంచ కార్యక్షేత్రంలో భద్రత మరియు ఆరోగ్య దినం-2022' ఉపయోగపడేలా కార్యక్రమాలను రూపొందించాలి. ఆధునిక శాస్త్రసాంకేతిక విప్లవం వల్ల ఉత్పన్నమైన నానో టెక్నాలజీ, బయోటెక్నాలజీ లాంటి ప్రక్రియలు క్షేత్రస్థాయిలో పలు ప్రమాదాలకు దారితీస్తున్నాయి. సిబ్బందిలో పెరిగిన పని భారం, ఉద్యోగాల్లో కోతతో పని ఒత్తిడి, పని క్షేత్రంలో శుచి శుభ్రత కొరవడడం లాంటి కారణాలతో ఆరోగ్యం గాల్లో దీపం అవుతున్నది. ఉద్యోగాలు, ఉపాధులు కోల్పోవడం/వేతనాల్లో కోతల వల్ల స్వయం ఉపాధులు/ అవుట్ సోర్సింగ్/తాత్కాలిక కాంట్రాక్టులు పుట్టుకు రావడంతో క్షేత్రస్థాయి అనారోగ్యాలు/అభద్రతలు పెరిగాయి. రసాయన పరిశ్రమల్లో విధులు నిర్వహించే సిబ్బంది ఆరోగ్యం అతి ప్రమాదకరం అవుతున్నది. శ్రామికులే ప్రగతిరథ కందెనలని, శ్రామిక శక్తితోనే బహుముఖీన అభివృద్ధి సాధ్యపడుతుందని మరువరాదు. విధి నిర్వహణలో ప్రమాదాలు, అకాల మరణాలు నివారించదగినవే. ప్రభుత్వాలు, స్వచ్ఛంధ సంస్థలు, పరిశ్రమల యాజమాన్యాలు, కార్మిక సంఘాలు, సభ్య సమాజం చేయి చేయి కలిపి ఆరోగ్య భారతాన్ని, సంపూర్ణ భద్రత వలయాలను నిర్మిద్దాం.

- డా॥ బుర్ర మధుసూదన్ రెడ్డి
99497 00037

క్రికెట్ టోర్నమెంట్ లో పాల్గొన్న న్యాయమూర్తులు, న్యాయవాదులు

కామారెడ్డి, ఏప్రిల్ 26:: కామారెడ్డి న్యాయవాదుల బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులకు క్రీడా పోటీలు నిర్వహించారు. మంగళవారం స్థానిక ఇందిరాగాంధీ స్టేడియంలో క్రికెట్ పోటీలు నిర్వహించారు. క్రికెట్ టోర్నమెంట్ లో సీనియర్ సివిల్ జుడ్జ్ చీఏ, తొమ్మిదవ అదనపు జిల్లా జడ్జ్ చీఏ జట్లు పోటీలో పాల్గొన్నారు. 9వ అదనపు జిల్లా జడ్జ్ క్రికెట్ జట్టు గెలుపొందడం జరిగింది. ఈ కార్యక్రమానికి తొమ్మిదవ అదనపు న్యాయమూర్తి రమేష్ బాబు పాల్గొని పోటీలను ప్రారంభించి, న్యాయమూర్తులకు, న్యాయవాదులకు క్రీడల్లో పాల్గొనడం వలన రోజు వుండే పనుల ఒత్తిడి నుండి ఉల్లాసం పొందుతారన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయమూర్తులు సీనియర్ సివిల్ జడ్జ్ శ్రీనివాస్, మొబైల్ జడ్జ్ వెంకటేష్ ధ్రువ, బార్ అసోసియేషన్ అధ్యక్షులు వైద్య అమృతరావు, ఉపాధ్యక్షులు శేషు, ప్రధాన కార్యదర్శి మాక్సూద్, సహాయ కార్యదర్శి శ్రీనివాస్, క్రీడల కార్యదర్శి జడల రజనీకాంత్, లైబ్రరీ కార్యదర్శి దేవేందర్ గౌడ్, సీనియర్ న్యాయవాదులు జగన్నాథం, శంకర్ రెడ్డి, అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ నంద రమేష్, రాజ్ గోపాల్ గౌడ్, శ్యామ్ గోపాల్ రావు, బండారి సురేందర్ రెడ్డి, సీనియర్, జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

మలేరియాను నిర్మూలిద్దాం

-మేయర్ గద్వాల్ విజయలక్ష్మి

హైదరాబాద్, ఏప్రిల్ 26: ప్రపంచ మలేరియా దినం సందర్భంగా బంజారాహిల్స్ రోడ్డు నంబర్ 12లోని ఎన్‌బీటీనగర్ ప్రభుత్వ పాఠశాలలో జీహెచ్ఎంసీ ఎంటమాలజీ విభాగం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వైజ్ఞానిక ప్రదర్శనను మేయర్ గద్వాల్ విజయలక్ష్మి సోమవారం ప్రారంభించారు. దోమల వ్యాప్తిని అరికట్టేందుకు తీసుకోవాల్సిన చర్యలు తదితర అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. వైజ్ఞానిక ప్రదర్శనలో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

గాంధీ కుటీర్ బస్తీలో..

పరిసరాల పరిశుభ్రతతో దోమలను నిర్మూలించి మలేరియా వ్యాధి వ్యాప్తి చెందకుండా ప్రతి పౌరుడు కృషి చేయాలని అంబర్‌పేట సర్కిల్-16 డీసీ వేణు గోపాల్, హిమాయత్‌నగర్ కార్పొరేటర్ జి.మహాలక్ష్మి అన్నారు. ప్రపంచ మలేరియా దేను పురస్కరించుకొని గాంధీ కుటీర్ బస్తీలో ర్యాలీ నిర్వహించి దోమల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు.

ఇండ్ల పరిసరాల్లో పిచ్చి మొక్కలు,ప్లాస్టిక్ కప్పులు, గ్లాస్‌లు కవర్లు లేకుండా ఎప్పటికప్పుడు శుభ్రం కార్యక్రమంలో గాంధీ కుటీర్ బస్తీ కమిటీ అధ్యక్షుడు ఎన్.రాజేంద్ర ప్రసాద్, ప్రధాన కార్యదర్శులు కేశబోయిన శ్రీధర్, పి.ప్రభాకర్‌గౌడ్,బీజేపీ నాయకులు జి.రామన్‌గౌడ్, పి.ప్రసాద్,నర్సింగ్‌గౌడ్, జైస్వాల్, కవిత, మల్లేశ్, ఎంటమాలజిస్ట్ ఫీల్డ్ అసిస్టెంట్ వి.నరేందర్‌రెడ్డి, డాక్టర్ రాంబాబు పాల్గొన్నారు.

దోమలు వృద్ధి చెందకుండా చూడాలి

-కార్పొరేటర్ కొంతం దీపిక

దోమలు వృద్ధి చెందకుండా ప్రతి ఒక్కరూ తగిన జాగ్రత్తలు తీసుకోవాలని మోండా డివిజన్ కార్పొరేటర్ కొంతం దీపిక అన్నారు. మోండా డివిజన్‌లోని శివాజీనగర్, మార్కెట్ స్ట్రీట్, డొక్కాలమ్మ ఆలయం తదితర ప్రాంతాల్లో జీహెచ్ఎంసీ ఎంటమాలజీ , స్థానిక కార్పొరేటర్ సంయుక్తంగా కలిసి ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎంటమాలజీ అధికారి సూపర్‌వైజర్ రవీందర్‌రెడ్డి, జీహెచ్ఎంసీ సిబ్బంది పాల్గొన్నారు.

మలేరియా రహిత సమాజానికి కృషి చేయాలి

- కార్పొరేటర్ లింగాని ప్రసన్న

మలేరియా రహిత సమాజానికి ప్రతి ఒక్కరూ బాధ్యతగా కృషి చేయాలని అడ్డగుట్ట కార్పొరేటర్ లింగాని ప్రసన్న లక్ష్మీ శ్రీనివాస్ అన్నారు. ఈ కార్యక్రమంలో తుకారాంగేట్ సీఐ ఎల్లప్ప, నగర గ్రంథాలయ డైరెక్టర్ లింగాని శ్రీనివాస్, టీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

బూస్టర్ డోసు తీసుకున్న వారిలో థర్డ్ వేవ్ ప్రభావం పరిమితం : తాజా అధ్యయనం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 26: కరోనా వ్యాక్సిన్ బూస్టర్ డోసు తీసుకున్న వారిలో 70 శాతం మందికి థర్డ్ వేవ్‌లో ఇన్ఫెక్షన్ సోకలేదని భారత్‌లో 6000 మందిపై నిర్వహించిన తాజా అధ్యయనంలో వెల్లడైంది. టీకా రెండు డోసులు తీసుకుని ప్రికాషన్ డోసు తీసుకోని వారిలో 45 శాతం మందికి థర్డ్ వేవ్‌లో వైరస్ సోకిందని ఈ అధ్యయనానికి నేతృత్వం వహించిన కరోనా వైరస్‌పై ఐఎంఏ జాతీయ టాస్క్‌ఫోర్స్ కో చైర్మన్ డాక్టర్ రాజీవ్ జయదేవన్ తెలిపారు. సర్వే చేసిన వారిలో 24 శాతం మంది 40 ఏండ్ల లోపు వారు కాగా సగం మంది 40-59 ఏండ్ల వయసు వారు. 53 శాతం మంది ఆరోగ్య కార్యకర్తలున్నారు.

బూస్టర్ డోసు తీసుకున్న 2383 మందిలో 30 శాతం మంది కరోనా థర్డ్ వేవ్‌లో వైరస్ బారినపడ్డారు. బూస్టర్ డోసు తీసుకున్న వారిలోనూ ఎక్కువ మంది ఆరోగ్య కార్యకర్తలు కాగా వారు ఎన్95 మాస్క్ వాడటం వంటి జాగ్రత్తలు పాటించారని అధ్యయనం తెలిపింది. సెకండ్ డోస్ తర్వాత బూస్టర్ డోసు మధ్య అధిక గ్యాప్ ఉండటంతో థర్డ్ వేవ్‌లో ఎక్కువ మందికి ఇన్ఫెక్షన్ సోకిందని అధ్యయనం అంచనా వేసింది. ఇక థర్డ్ వేవ్ 40 ఏండ్ల వయసు లోపు వారిపై అధికంగా ప్రభావం చూపిందని పేర్కొంది. వీరిలో 45 శాతం మందికి వైరస సోకింది.

ఇక 80 ఏండ్లు పైబడిన వారిలో కేవలం 21.2 శాతం మందే వైరస్ బారినపడటం గమనార్హం. అధ్యయనంలో పాల్గొన్న వారిలో థర్డ్ వేవ్‌లో 4.8 శాతం మందిలో ఎలాంటి లక్షణాలు కనిపించలేదు. 53 శాతం మందిలో స్వల్ప లక్షణాలు కనిపించగా 41.5 శాతం మందిలో ఓ మాదిరి లక్షణాలు బయటపడ్డాయి. ఇక తీవ్ర లక్షణాలతో కవలం 0.69 శాతం మంది బాధపడ్డారని అధ్యయనంలో వెల్లడైంది. ఇక థర్డ్‌వేవ్‌లో కొవ్యాక్సిన్, కొవిషీల్డ్ టీకాలు తీసుకున్న వారిలో ఒకే రకమైన ఇన్ఫెక్షన్ రేటు నమోదైందని తెలిపింది.

యూరోపియన్ కమిశన్ అధ్యక్షురాలు ఉర్సులా వాన్ డేర్ లేయెన్‌కు స్వాగతం పలికిన ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 26:ఈ సంవత్సరం రైసీనా డైలాగ్ లో ప్రారంభోపన్యాసాన్ని ఇవ్వడాని కి సమ్మతి ని వ్యక్తం చేసినందుకు గాను యూరోపియన్ కమిశన్ అధ్యక్షురాలి కి ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ ధన్యవాదాలు తెలియజేశారు. ఈ రోజు న జరుగబోయే కార్యక్రమం లో ఆమె ఉ పన్యాసాన్ని వినాలని తాను ఎదురుచూ స్తున్నానని ఆయన అన్నారు.

భారతదేశం మరియు యూరోప్ పెద్ద, చైతన్యవంతమైన ప్రజాస్వామ్య సమాజాలు గా అనేక ప్రపంచ అంశాల పైన ఒకే విధమైన విలువల ను మరియు ఉమ్మడి దృష్టి కోణాలను కలిగి ఉన్న మాట నిజమేనని నేత లు ఇద్దరూ అంగీకరించారు.

ఒక స్వేచ్ఛాయుతమైన వ్యాపార ఒప్పందం మరియు పెట్టుబడి ఒప్పందం అంశం లో సంప్రదింపుల ను త్వరలో తిరిగి మొదలు పెట్టడం సహా, భారత దేశం-ఇయు వ్యూహాత్మక భాగస్వామ్యం లో పురోగతి పై వారు సమీక్ష జరిపారు. భారతదేశం-ఇయు సంబంధాల తాలూకు అన్ని అంశాల పైన పర్యవేక్షణ కు రాజకీయ స్థాయి లో ఒక ఉన్నతమైన ట్రేడ్ ఎండ్ టెక్నాలజీ కమిశన్ ను నెలకొల్పడాని కి, వేరు వేరు రంగాల లో సహకారాన్ని సమన్వయ పరచుకోవడాని కి కూడా అంగీకారం కుదిరింది.గ్రీన్ హైడ్రోజన్ వంటి రంగాల లో భారతదేశాని కి, ఇయు కు మధ్య సమన్వయాని కి గల అవకాశాలు సహా, జల వాయు సంబంధి అంశాల పై ఇద్దరు నేత లు విస్తృతం గా చర్చించారు. కోవిడ్-19 తాలూకు సవాళ్ళు కొనసాగుతూ ఉండడం, ప్రపంచం లోని అన్ని ప్రాంతాల కు టీకామందు మరియు చికిత్స సాధనాలు సమానం గా లభించేటట్లు పూచీ పడడాని కి తగిన ప్రయాస లు ఎంతైనా అవసరం అని వారు స్పష్టం చేశారు.

దీనికి అదనం గా, ఈ సమావేశం లో యూక్రెన్ లో స్థితి, ఇంకా ఇండో-పసిఫిక్ రీజియన్ లో ఘటన క్రమాలు సహా సమయోచితమైనటువంటి భౌగోళిక పరిస్థితులు మరియు రాజకీయ స్థితులు కూడా చర్చించడం జరిగింది.

వృద్ధి ప్రయాణంలో తరువాతి తరం అంకుర పరిశ్రమలు అభివృద్ధి చేయాలని మార్గదర్శకుల్ని కోరుతున్న శ్రీ అనురాగ్ జైన్

న్యూఢిల్లీ, ఏప్రిల్ 26:డిపిఐఐటి సంస్థ కార్యదర్శి శ్రీ అనురాగ్ జైన్ జాతీయ అంకుర పరిశ్రమల అవార్డు గ్రహీతలను వ్యక్తిగతంగా ఒక్కో జిల్లాను దత్తత తీసుకుని దాని సమగ్ర అభివృద్ధికి సహకరించాలని కోరారు. అందుబాటులో ఉన్న మద్దతు అవకాశాలతో జాతీయ అంకుర పరిశ్రమల అవార్డ్ 2021 ప్రారంభోత్సవం సందర్భంగా శ్రీ జైన్ కీలకోపన్యాసం చేస్తూ, భాగస్వాములు, విజేతలు, అవార్డుల తుది పోటీదారులు దేశాభివృద్ధి మూలాలకు అనుసంధానమవ్వాలని, సమాజానికి, దేశానికి తిరిగి సహకరించాలని కోరారు. భారతదేశంలో అంకుర పరిశ్రమల విజయానికి సమగ్ర మద్దతు వ్యవస్థ కీలకమని పేర్కొంటూ, తమ వృద్ధి ప్రయాణంలో భావితరం స్టార్టప్‌లను నిర్వహించాలని ఆయన మార్గదర్శకులను కోరారు.

జాతీయ అంకుర పరిశ్రమల అవార్డ్స్ 2021 ఫలితాలు వాణిజ్యం, పరిశ్రమలు, జౌళి, వినియోగదారుల వ్యవహారాలు, ఆహారం , ప్రజా పంపిణీ శాఖ మంత్రి శ్రీ పీయూష్ గోయల్ 15 జనవరి 2022న ప్రత్యక్షంగా ప్రసారమాధ్యమం లో విడుదల చేశారు.

53 ఇంక్యుబేటర్లు, 6 యాక్సిలరేటర్ ల్ కేటగిరీల నుంచి దరఖాస్తు లతో పాటు 49 సబ్ సెక్టార్‌లలో స్టార్టప్‌ల నుంచి మొత్తం 2177 దరఖాస్తులు వచ్చాయి. ఒక ఇంక్యుబేటర్ మరియు ఒక యాక్సిలరేటర్‌తో పాటు అనేక విభాగాలు. ప్రత్యేక విభాగాల్లో మొత్తం 46 స్టార్టప్‌లు జాతీయ అంకుర పరిశ్రమల అవార్డ్స్ 2021 విజేతలుగా గుర్తింపు పొందాయి.గత ప్రయత్నాలను ప్రతిబింబిస్తూ, ఈ సంవత్సరం జాతీయ అంకుర పరిశ్రమల అవార్డ్స్ రెండవ ఎడిషన్ కోసం, పరిశ్రమలు, అంతర్గత వాణిజ్య ప్రచార శాఖ మరింత సమగ్రమైన 7 మార్గదర్శకాలు ఒకచోట చేర్చింది.

1. ఇన్వెస్టర్ అనుసంధానం : మూలస్థంభం నిధులు, పెట్టుబడిదారుల అనుసంధానాలను సులభతరం చేయడంపై దృష్టి పెడుతుంది.

2.మెంటర్‌షిప్/గురుతర మార్గాదర్శకత్వం : ఈ వ్యవస్థ కింద, స్టార్టప్‌ల కోసం క్యూరేటెడ్ మెంటర్‌షిప్ ప్రోగ్రామ్‌లు నిర్వహిస్తారు. పిల్లర్‌లో వన్-టు-వన్ మెంటార్‌షిప్ సెషన్‌లు, మాస్టర్‌క్లాస్‌లు , క్లాస్‌రూమ్ సెషన్‌లు ఉంటాయి.

3. ప్రభుత్వ అనుసంధానం : స్టార్టప్‌ల కోసం ప్రభుత్వ సేకరణను మెరుగుపరచడంపై ఈ స్తంభం దృష్టి సారిస్తుంది. "అంకుర పరిశ్రమల ఫర్ పబ్లిక్ సర్వీస్ వర్క్ షాప్" కింద వివిధ మంత్రిత్వ శాఖలకు తమ ఆవిష్కరణలను అందించడానికి స్టార్టప్‌లకు అవకాశం కల్పిస్తారు.

4.దిగ్గజ సంస్థల నిమగ్నత : ఇది ఈ సంవత్సరం కోహార్ట్ కోసం పరిచయం చేసిన కొత్త మూలం . ఈ వ్యవస్థ కింద స్టార్టప్‌లు యునికార్న్స్ తో కలిసి పని చేసే అవకాశాన్ని పొందుతాయి. పరివర్తన వర్క్ షాప్‌లు, పిచ్-టు-యునికార్న్స్ మరియు వ్యూహాత్మక పొత్తులు వంటి వ్యాయామాలు నిర్వహిస్తారు

5. సామర్థ్య అభివృద్ధి, దేశ అంకుర పరిశ్రమల ప్రయోజనాలు : ఈ మూలంలో అంకుర పరిశ్రమల ఇండియా లాభాలు రెగ్యులేటరీ మాస్టర్ క్లాస్‌లపై సెన్సిటైజేషన్ వర్క్ షాప్‌లు ఉంటాయి.

6. మార్కెట్ అందుబాటు: మార్కెట్ యాక్సెస్ మూలం కింద, స్టార్టప్‌లు తమ స్టార్టప్‌లను స్కేల్ అప్ చేయడానికి విదేశాల్లోని వివిధ పరిశ్రమలు, భారతీయ మిషన్లతో కలిసి పని చేసే అవకాశాన్ని పొందుతాయి.

7.బ్రాండ్ ప్రచారం : ఈ విధానం స్టార్టప్‌లకు ఆనుపానులు మార్కెటింగ్‌పై వర్క్ షాప్‌లను నిర్వహించడం ద్వారా తమ బ్రాండ్‌లను నిర్మించడంలో సహాయపడుతుంది. ఈ స్తంభం బ్లాగ్‌లు మరియు సోషల్ మీడియా ఛానెల్‌ల ద్వారా స్టార్టప్‌ల దృశ్యమానతను పెంపొందించడంలో సహాయపడుతుంది ఫోకస్డ్ ఎపిసోడ్‌లు జాతీయ అంకుర పరిశ్రమల అవార్డ్స్ 2021 విజేతలను 'దూరదర్శన్ అంకుర పరిశ్రమల ఛాంపియన్స్ 2.0'లో పరిధిలోకి తీసుకువస్తాయి (ఒక టీవీ షో దూరదర్శన్ నెట్‌వర్క్ ఛానెల్‌లలో హిందీ,ఇంగ్లీష్ రెండింటిలో ప్రసారం ఆవుతుంది).

నేటి ఆవిష్కరణ కార్యక్రమంలో అనేక మంది సి - సూట్ పరిశ్రమ, తదనుగుణ పర్యావరణ వ్యవస్థ కోరుకునేవారు, అంకుర పరిశ్రమల యునికార్న్ లు, చిన్న పరిశ్రమల అభివృద్ధి బ్యాంకు -ాఎఆఎ, గ్లోబల్ ఎంటర్‌ప్రెన్యూరిషిప్ మానిటర్, ఉవటఁ, దూరదర్శన్ నుంచి సీనియర్ ప్రభుత్వ అధికారులు, ఏఇుఖీ, లేదా జపాన్ ఎక్స్‌టర్నల్ ట్రేడ్ ఆర్గనైజేషన్, జపాన్ ప్రపంచంలోని ఇతర దేశాల మధ్య పరస్పర వాణిజ్యం మరియు పెట్టుబడిని ప్రోత్సహించడానికి పనిచేసే ప్రభుత్వ-సంబంధిత సంస్థ, జపాన్ రాయబార కార్యాలయం వంటి అంతర్జాతీయ మిషన్‌లు, జాతీయ అంకుర పరిశ్రమల అవార్డు గ్రహీతలకు మద్దతుగా ప్రత్యేక అవకాశాలను అందించారు. అదనంగా, జాతీయ అంకుర పరిశ్రమల అవార్డ్స్ 2021 విజేతలు, తుది పోటీదారులు, తమ కోసం సిద్ధం చేసిన ఎంగేజ్‌మెంట్ ప్లాన్‌ను అర్థం చేసుకోవడానికి ప్రత్యక్ష ప్రసార మాధ్యమం ద్వారా ఆవిష్కరణ కార్యక్రమంలో చేరారు.హ్యాండ్‌హోల్డింగ్ మద్దతు ప్రారంభించడం జాతీయ అంకుర పరిశ్రమల అవార్డీలు- 2021 బృందంచే ఎన్నో ప్రశంసలు పొందారు.

బారాముల్లాలో పర్యటించిన కేంద్ర మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్, ఆకాంక్షాత్మక జిల్లా కార్యక్రమం కింద అభివృద్ధి పనుల పురోగతిపై సమీక్ష

న్యూఢిల్లీ, ఏప్రిల్ 26:వివిధ అభివృద్ధి పారామితులను ప్రత్యక్షంగా అంచనా వేయడానికి కేంద్ర ప్రభుత్వ ప్రత్యేక అవుట్ రీచ్ కార్యక్రమంలో భాగంగా, శాస్త్ర సాంకేతిక శాఖ (స్వతంత్ర), భూ శాస్త్ర సహాయ (స్వతంత్ర), ప్రధానమంత్రి కార్యాలయం(స్వతంత్ర), ప్రజా ఫిర్యాదులు, పెన్షన్లు, అణుశక్తి,అంతరిక్ష శాఖల మంత్రి డాక్టర్ జితేందర్ సింగ్ ఈ రోజు జమ్ముకశ్మీర్ లోని బారాముల్లాలోని డాక్ బంగ్లా లో ఒక సమావేశానికి అధ్యక్షత వహించారు, ఆకాంక్షాత్మక జిల్లా కార్యక్రమం (ఎడిపి) కింద జరుగుతున్న పనుల పురోగతి గురించి సమీక్షించారు.

ఈ సందర్భంగా కేంద్ర మంత్రి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తన పౌరుల జీవన ప్ర మాణాలను మెరుగు పరచడానికి, అందరికీ సమ్మిళిత వృద్ధిని కల్పించడానికి కట్టుబడి ఉందన్నారు. అభివృద్ధి ఆర్థిక వ్యవస్థలో పూర్తిగా భాగస్వామ్యులయ్యేలా ప్రజల సామర్థ్యాన్ని మెరుగుపరచడం పై ఏడీపీ నిశితంగా దృష్టి సారిస్తుందని ఆయన తెలిపారు.

పీఎం ఫసల్ బీమా యోజన, ఎలక్ట్రానిక్ నేషనల్ అగ్రికల్చర్ మార్కెట్, ప్రతి పంచాయతీలో భారత్ నెట్ సదుపాయం, ఆర్థిక సమ్మేళనం వంటి అంశాలు ఏడీపీ కింద ప్రస్తావించాల్సిన అంశాలు అని మంత్రి తెలిపారు.

కార్యక్రమం యొక్క మెకానిజం గురించి చర్చించిన డాక్టర్ సింగ్ మాట్లాడుతూ, జిల్లాలు మొదట తమ రాష్ట్రంలోనే అత్యుత్తమ జిల్లాగా నిలిచేలా ప్రోత్సహిస్తున్నామని, తదనంతరం ఇతరులతో పోటీపడి, నేర్చుకుంటూ దేశంలోని ఉత్తమ జిల్లాలలో ఒకటిగా ఎదగాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు.

ఎడిపి కింద బారాముల్లాలో చేసిన కృషిని ప్రశంసిస్తూ, ఆకాంక్షాత్మక జిల్లా ద్వారా పని సంస్కృతి, సామాజిక సంస్కృతి మరియు ప్రవర్తనా సంస్కృతి యొక్క వివిధ స్థాయిలలో ప్రామాణిక నిర్దేశిత బెంచ్ మార్క్ ను సాధించడానికి సహకారం ఉందని ఆయన అన్నారు. నమూనా యొక్క ఉపయోగాన్ని ఆయన ప్రశంసించారు మరియు ఇది డైనమిక్ రియల్ టైమ్ మదింపు యొక్క పరిధిని కలిగి ఉన్న శాస్త్రీయ విధానంపై ఆధారపడి ఉందని తెలిపారు.

బారాముల్లాను సుస్థిర అభివృద్ధి మరియు ఆర్థికాభివృద్ధిలో దాని సామర్థ్యాన్ని గరిష్ట స్థాయికి తీసుకెళ్లడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, ఎప్పటికప్పుడు సరైన అనుసరణీయతతో ఉందని ఆయన అన్నారు. జిల్లాలోని జీవవైవిధ్యాన్ని ప్రశంసిస్తూ ఆయన మాట్లాడుతూ, భారీ అటవీ నిల్వలు కలిగిన జమ్మూ కాశ్మీర్ లోని పురాతన జిల్లాలలో బారాముల్లా ఒకటని అన్నారు. సమర్థవంతమైన ఖర్చు మరియు సమయ నిర్వ హణ కోసం సాంకేతిక ఆవిష్కరణల గురించి ప్రజలకు అవగాహన కల్పించడం కోసం ఈ ప్రాంతంలో బయోటెక్నాలజీ కార్యక్రమాలను నిర్వహించాలన్న తన యొక్క అధికారిక మదింపు కోసం వివిధ ఆకాంక్షలు ఉన్న జిల్లాలను సందర్శించాలని కేంద్రం కేంద్ర మంత్రులను ఆదేశించడం గమనించదగ్గ విషయం. జనవరి 2018లో ప్రధానమంత్రి ప్రారంభించిన ఏడీపీ దేశవ్యాప్తంగా అభివృద్ధి చెందని జిల్లాలను త్వరగా మరియు సమర్థవంతంగా మార్చడం లక్ష్యంగా పెట్టుకుంది. కార్యక్రమం యొక్క విస్తృత రూపురేఖలు నెలవారీ డెల్టా ర్యాంకింగ్ ద్వారా జిల్లాల మధ్య కన్వర్జెన్స్, సహకారం మరియు పోటీని కలిగి ఉంటాయి, అన్నీ ప్రజా ఉద్యమం ద్వారా నడపబడతాయి.

ప్రతి జిల్లా పరిధిలోని బ్లాక్-లెవల్‌లో పురోగతిని మరింత ముందుకు తీసుకెళ్లడం కార్యక్రమం యొక్క మరొక దృష్టి. జిల్లా మొత్తం అభివృద్ధికి దారితీసే బ్లాకుల పురోగతిని పర్యవేక్షించడానికి జిల్లాలను ప్రోత్సహించారు. ఏడీపీ తప్పనిసరిగా సుస్థిర అభివృద్ధి లక్ష్యాలను స్థానికీకరించడం, దేశ ప్రగతికి దారితీయడం లక్ష్యంగా పెట్టుకుంది.

శంషాబాద్‌లో రూ.11.57కోట్ల విలువైన కొకైన్ పట్టివేత

హైదరాబాద్, ఏప్రిల్ 26:శంషాబాద్‌లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో అధికారులు భారీగా కొకైన్‌ను పట్టుకున్నారు. రూ.11.57కోట్ల విలువైన 1,157 గ్రాముల కొకైన్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. టాంజానియా దేశస్థుడి నుంచి ఈ కొకైన్‌ను రికవరీ చేసుకున్నారు. సదరు వ్యక్తి ఈ నెల 21న శంషాబాద్‌కు రాగా.. కొకైన్‌ను మాత్రల రూపంలోకి కడుపులోకి తీసుకున్నట్లు అధికారులు గుర్తించారు. ఇందుకు సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉన్నది.

హైదరాబాద్‌లో వేగంగా విస్తరణ ప్రణాళికలు చేపట్టిన టెక్‌ఫైండర్

చైతన్యాన్ని భావోద్వేగం భావాలతో నింపి, సృష్టి, సున్నితత్వాన్ని తీవ్రస్థాయికి తీసుకెళ్లేది 'సంగీతం'- ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 26:ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ ఈరోజు ముంబాయిలో మాస్టర్ దీనానాథ్ మంగేష్కర్ అవార్డుల ఉత్సవానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రధానమంత్రికి లతా దీనానాథ్ మంగేష్కర్ తొలి అవార్డును ప్రదానం చేశారు. భారత రత్న లతా మంగేష్కర్ స్మృత్యర్థం ఈ అవార్డును నెలకొల్పారు. జాతి నిర్మాణానికి విశేష కృషి చేసిన వ్యక్తికి ఈ అవార్డును బహూకరిస్తారు. మహారాష్ట్ర గవర్నర్ శ్రీ భగత్‌సింగ్ కోష్యారి, లతామంగేష్కర్ కుటుంబ సభ్యులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రధానమంత్రి, సంగీతం గురించి తనకు లోతుగా తెలియనప్పటికీ, సాంస్కృతికంగా చూసినపుడు, సంగీతం ఒక సాధన, ఒక భావోద్వేగం అని ఆయన అన్నారు. "వ్యక్తీకరించలేని వాటిని వ్యక్తీకరించేది పదం. వ్యక్తీకరించబడిన శక్తిని చైతన్యంతో నింపేది 'నాద్' అని ఆయన అన్నారు. చైతన్యాన్ని భావోద్వేగం భావాలతో నింపి, సృష్టి ,సున్నితత్వాన్ని తీవ్రస్థాయికి తీసుకెళ్లేది 'సంగీతం'. సంగీతం మీలో శౌర్యాన్ని, వాత్సల్యాన్ని నింపగలదు.

ఇది దేశభక్తి కర్తవ్య భావాన్ని ఉన్నత స్థితికి తీసుకెళుతుంది. "లతా దీదీ రూపంలో సంగీతం ఈ సామర్థ్యం , శక్తిని చూడటం మా అదృష్టం" అని ప్రధానమంత్రి అన్నారు.

"నాకు లతా దీదీ 'సుర్ సామ్రాజ్ఞి' అలాగే నా సోదరి. తరతరాలకు ప్రేమను, భావాలను కానుకగా అందించిన లతా దీదీ నుంచి సోదరి ప్రేమను పొందడం కంటే గొప్ప విశేషం ఏముంటుంది" అని ఆయన అన్నారు.

అవార్డులు అందుకోవడం తనకు అంతగా ఇష్టముండదని అంటూ ప్రధానమంత్రి, అయితే లతా మంగేష్కర్ కుటుంబ సభ్యులు తనను కలసి, లతాదీదీ వంటి సోదరి పేరుమీద అవార్డు ఇస్తున్నట్టు ప్రకటించారని, దానితో ఇది ఆమె ప్రేమ, వాత్సల్యానికి గుర్తుగా భావించానని ఆయన అన్నారు. అందువల్ల తాను దీనికి కాదని చెప్పలేకపోయానని అన్నారు.

ఈ అవార్డును దేశ ప్రజలకు అంకితం చేస్తున్నట్టు ప్రధానమంత్రి తెలిపారు. లతాదీది ప్రజల మనిషి అయినందున, ఈ అవార్డు కూడా ప్రజలకే అంకితమని ప్రధానమంత్రి అన్నారు. సాంస్కృతిక ప్రపంచానికి లతా దీదీ చేసిన విశిష్ట సేవలను ప్రధానమంత్రి గుర్తుచేసుకున్నారు. మన దేశం స్వాతంత్ర్య అమృతోత్సవాలు జరుగుతున్న సమయంలో లతాజీ భౌతిక ప్రయాణం పరిపూర్ణమైందని, ఈ 75 సంవత్సరాల దేశ ప్రయాణం ఆమె కంఠంతో ముడి పడి ఉంటూ వచ్చిందని ఆయన అన్నారు.

లతా మంగేష్కర్ జీ కుటుంబంలో దేశభక్తి గురించి ప్రధానమంత్రి ప్రత్యేకంగా ప్రస్తావించారు. పాటతోపాటు లతా దీదీ గొప్ప దేశభక్తురాలన్నారు. ఇందుకు ఆమె తండ్రి ప్రేరణ అన్నారు. వీర సావర్కర్ రాసిన పాటను , స్వాతంత్ర సమర కాలంలో బ్రిటిష్ వైస్రాయ్ పాల్గొన్న కార్యక్రమంలో దీనానాథ్ జీ పాడారని ప్రధానమంత్రి గుర్తుచేశారు. బ్రిటిష్ పాలనను సవాలు చేస్తూ వీరసావర్కర్ రాసిన పాట అది అని ఆయన అన్నారు. దీనానాథ్‌జీ వారసత్వంగగా తన కుటుంబ సభ్యులకు దేశభక్తిని అందించారని ఆయన అన్నారు. లతాజీ సంగీతాన్ని ఆరాధించారని, అయితే దేశభక్తి, దేశ సేవ ఆమె పాటల ద్వారా ప్రేరణ పొందాయని అన్నారు.

లతాదీదీ అద్భుత సంగీత ప్రయాణం గురించి మాట్లాడుతూ ప్రధానమంత్రి, లతాజీ ఏక్ భారత్, శ్రేష్ఠ్ భారత్ కుసంగీత రూపమని ఆయన అన్నారు. హిందీ, మరాఠీ, సంస్కృతం, తదితర 30 కి పైగా భారతీయ భాషలలో ఆమె పాటలు పాడారని ఆయన తెలిపారు,

ఆమె స్వరం ఇంటింటా వినపడుతుందన్నారు. సంస్కృతి నుంచి విశ్వాసం వరకు, తూర్పునుంచి పశ్చిమం వరకు ఉత్తరం నుంచి దక్షిణం వరకు లతాదీ పాటలు దేశం మొత్తాన్ని ఐక్యంగా ఉంచడానికి కృషి చేశాయన్నారు. అంతర్జాతీయంగా కూడా ఆమె భారత్ సాంస్కృతిక రాయబారి అని ఆయన అన్నారు. ప్రతి రాష్ట్రంలో , ప్రతి ప్రాంతానికి చెందిన వారి ఆలోచనలకు ప్రేరణ నిచ్చారని అన్నారు.

భారతీయతతో సంగీతానికిగల విడదీయలేని బంధాన్ని ఆమె రుజువుచేశారని అన్నారు. లతా దీదీ కుటుంబ సభ్యులు చేస్తున్నధార్మిక సేవాకార్యక్రమాలను కూడా ఆయన ప్రస్తావించారు.

భారతదేశపు అభివృద్ధి అంటే, సబ్ కా సాథ్, సబ్‌కా వికాస్ , సబ్‌కా విశ్వాస్, సబ్‌కా ప్రయాస్ అని ప్రధానమంత్రి అన్నారు. ఇది వసుధైవ కుటుంబకం, విశ్వ శ్రేయస్సుకు పాటుపడుతుందని అన్నారు. ఇలాంటి భావనతో కూడిన అభివృద్ధి కేవలం భౌతిక పరమైన సామర్థ్యాల ద్వారా సాధించలేమని అన్నారు.

ఇందుకు ఆధ్యాత్మిక చైతన్యం కీలకమని అన్నారు. అందువల్ల ఇండియా యోగ, ఆయుర్వేద, పర్యావరణం వంటి వాటివిషయంలో నాయకత్వాన్ని అందిస్తున్నదని ప్రధానమంత్రి అన్నారు.

"భారతదేశ కృషిలో సంగీతం ఒక ముఖ్యమైన భాగం అదే విలువలతో ఈ వారసత్వాన్ని సజీవంగా ఉంచుదాం , దానిని ముందుకు తీసుకువెళ్లి, ప్రపంచ శాంతికి ఒక మాధ్యమంగా దానిని మారుద్దాం", అని ప్రధాన మంత్రి అన్నారు.

తొర్రూరు పట్టణంలో అభివృద్ధి జాతర..

మహబూబాబాద్, ఏప్రిల్ 26:: జిల్లాలోని తొర్రూరు పట్టణంలో అభివృద్ధి పనుల జాతర మొదలైంది. కనీవినీ ఎరగని రీతిలో పట్టణంలో పలు అభివృద్ధి పనులకు మంగళవారం పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు శ్రీకారం చుట్టారు. తొర్రూరు మున్సిపాలిటీలోని 16 వార్డుల్లో ప్రతి వార్డుకు కనీసం రూ.50 లక్షల చొప్పున నిధులతో సీసీ రోడ్లు, మురుగు నీటి కాలువల పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు.

ఈ సందర్భంగా మంత్రి ఎర్రబెల్లికి స్థానిక ప్రజలు మేళతాళాలు, కోలాటాలతో ఘన స్వాగతం పలికారు.

అలాగే పలు వార్డుల నుంచి బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు చెందిన నాయకులు పి. యాకన్న, ఉపేందర్ నేతృత్వంలో టీఆర్ఎస్‌లో చేరారు. పండుగ వాతావరణంలో అభివృద్ధి పనులు జరుగుతుండటంతో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య, కౌన్సిలర్లు, స్థానిక ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

పలు జిల్లాల్లో రేపు, ఎల్లుండి వడగాలులు

హైదరాబాద్, ఏప్రిల్ 26: రాష్ట్రంలో వేసవి తీవ్రత పెరిగింది. వేసవి తాపానికి ప్రజలు అల్లాడిపోతున్నారు. సాధారణం కన్నా 2 నుంచి 4 డిగ్రీలు అధికంగా ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. బుధ, గురువారాలలో ఆదిలాబాద్, కుమ్రం భీమ్ ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాల్‌పల్లి జిల్లాల్లో వడగాలులు వీచే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది.

మంగళవారం హైదరాబాద్, వికారాబాద్ జిల్లాలు మినహా అన్ని జిల్లాల్లో 40 డిగ్రీలపైన పగటి ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. అత్యధికంగా ఆదిలాబాద్ జిల్లా జైనథ్‌లో 44.9 డిగ్రీల పగటి ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.

ఉపరితల ద్రోణి తూర్పు విదర్భ నుంచి తెలంగాణ, రాయలసీమల మీదుగా దక్షిణ తమిళనాడు వరకు సముద్ర మట్టం నుంచి 0.9 కిలో మీటర్ల ఎత్తు వద్ద కొనసాగుతుందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది.

దీని ప్రభావంతో రంగారెడ్డి, నాగర్ కర్నూల్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో అక్కడక్కడ వడగళ్ల వాన కురిసిందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. అయితే గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తూ అక్కడక్కడ ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు బుధ, గురువారాలలో వచ్చే అవకాశం ఉందని తెలిపింది.

మలేరియాపై మన సమిష్టి పోరాటంలో నిర్ధారణ మరియు చికిత్స మాత్రమే కాదు..స్వచ్ఛత మరియు సామాజిక అవగాహన కూడా ముఖ్యమైనవి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 26:"రోగ నిర్ధారణ మరియు చికిత్స మాత్రమే కాదు..మన వ్యక్తిగత మరియు సమాజ పరిసరాలలో స్వచ్ఛత మరియు మలేరియా నియంత్రణ మరియు నివారణకు సంబంధించిన సామాజిక అవగాహన మలేరియాపై సమిష్టి పోరాటంలో మరియు 2030 నాటికి దేశం నుండి మలేరియాను నిర్మూలించాలనే మా లక్ష్యాన్ని చేరుకోవడంలో ముఖ్యమైనవి" అని 2022 ప్రపంచ మలేరియా దినోత్సవాన్ని పురస్కరించుకుని చేసిన ప్రసంగంలో కేంద్ర ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ మంత్రి డాక్టర్ మన్సుఖ్ మాండవియా తెలిపారు. "ఆరోగ్య సంరక్షణ వ్యవస్థ ప్రగతిశీల పటిష్టతను నొక్కి చెప్పడం మరియు బహుళ-రంగాల సమన్వయం మరియు సహకారాన్ని మెరుగుపరచడం అవసరం" అని ఆయన స్పష్టం చేశారు.

ప్రతి సంవత్సరం ఏప్రిల్ 25ని 'ప్రపంచ మలేరియా దినోత్సవం'గా పాటిస్తారు. ఈ సంవత్సరం థీమ్ "గ్లోబల్ మలేరియా వ్యాధి భారాన్ని తగ్గించడానికి మరియు జీవితాలను రక్షించడానికి ఆవిష్కరణలను ఉపయోగించుకోవడం"

జాతీయ మరియు ఉప జాతీయ ప్రయత్నాల ద్వారా మలేరియా నిర్మూలనకు ప్రాధాన్యత ఇవ్వాలని డాక్టర్ మాండవ్య పిలుపునిచ్చారు. భారతదేశ మలేరియా నిర్మూలన ప్రణాళికను ముందుకు తీసుకెళ్లడానికి మరియు మెరుగైన ఆరోగ్యం, జీవన నాణ్యత మరియు పేదరిక నిర్మూలనకు దోహదపడేందుకు తగిన పరిష్కారాలను అభివృద్ధి చేయడంలో సాంకేతికత మరియు ఆవిష్కరణలను ఉపయోగించుకోవడంలో సహాయపడతాయని ఆయన నొక్కి చెప్పారు. రోగనిర్ధారణ, సకాలంలో మరియు సమర్థవంతమైన చికిత్స మరియు వెక్టర్ నియంత్రణ చర్యల గురించి ప్రజలకు అవగాహన కల్పించడానికి ఆశాలు, ఎఎన్ఎంలతో పాటు భాగస్వామ్య సంస్థలతో గ్రౌండ్ లెవెల్ ఫ్రంట్‌లైన్ హెల్త్‌కేర్ కార్యకర్తలు కలిసి పనిచేయాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. ప్రైవేట్ ప్రాక్టీషనర్‌లతో పాటు ప్రైవేట్ రంగం వారి మలేరియా కేసు నిర్వహణ మరియు రిపోర్టింగ్ మరియు సంబంధిత కార్యకలాపాలను జాతీయ కార్యక్రమంతో సమలేఖనం చేయాలని ఆయన సూచించారు. "మనం వినూత్న సాంకేతికత వినియోగంతో ముందుకు సాగుతున్న నేపథ్యంలో భారతదేశం యొక్క "ఈ-సంజీవని" టెలి-కన్సల్టేషన్ మరియు టెలి-రిఫరెన్సింగ్ కోసం మార్గాన్ని చూపింది. ఇది మలేరియాతో సహా వివిధ ఆరోగ్య సంరక్షణ సమస్యల నిర్ధారణ మరియు చికిత్స కోసం రౌండ్ స్థాయిలలో విస్తృతంగా ఉపయోగించబడుతోందని పేర్కొన్నారు.

మలేరియా నిర్మూలనలో సాధించిన విజయాన్ని కూడా కేంద్ర ఆరోగ్య మంత్రి వివరించారు. "మలేరియా సంభవం మరియు మరణాలను తగ్గించడంలో భారతదేశం అద్భుతమైన పురోగతిని సాధించింది. ప్రభుత్వ ప్రయత్నాల ఫలితంగా 2015తో పోలిస్తే 2021లో మలేరియా కేసులు 86.45% తగ్గాయి మరియు మలేరియా సంబంధిత మరణాలు 79.16% తగ్గాయి. దేశంలోని 124 జిల్లాల్లో 'జీరో మలేరియా' కేసులు నమోదయ్యాయి. మలేరియా నిర్మూలన కోసం లక్ష్యం దిశగా ఇది ఒక ప్రధాన ముందడుగు అని అయితే మలేరియా రహిత భారతదేశం అనే కలను నెరవేర్చడానికి ఇంకా మరింత చేయాల్సిన అవసరం ఉందని డాక్టర్ మాండవ్య అన్నారు.కేంద్ర ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ సహాయ మంత్రి డాక్టర్ భారతీ ప్రవీణ్ పవార్ మాట్లాడుతూ "2030 నాటికి మలేరియాను నిర్మూలించే దిశగా ఒక మిషన్ మోడ్‌లో పని జరుగుతోంది. ఆ మేరకు రాష్ట్రాలపై భారం తగ్గించేందుకు మలేరియా నివారణ కోసం మౌలిక సదుపాయాల మెరుగుదల మరియు ప్రయోగశాల మద్దతు వంటి అంశాల్లో కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వాలతో కలిసి పని చేస్తోంది. పరీక్షలు మరియు చికిత్సలో మరింత కృషి చేస్తే 2030 నాటికి భారతదేశం మలేరియా నిర్మూలన కలను సాధిస్తుందని ఆమె ఉద్ఘాటించారు.సాధారణ ప్రజలకు అవగాహన కల్పించేందుకు ప్రపంచ మలేరియా దినోత్సవం 2022ని పురస్కరించుకుని న్యూఢిల్లీ, లక్నో, భువనేశ్వర్ మరియు నాగ్‌పూర్‌లోని రైల్వే స్టేషన్‌లు నారింజ మరియు ఊదా రంగులతో ప్రకాశిస్తాయి.ఈ సందర్భంగా ఇంటిగ్రేటెడ్ వెక్టర్ మేనేజ్‌మెంట్ 2022కి సంబంధించిన మాన్యువల్‌ను విడుదల చేశారు. 2030 నాటికి సుస్థిర అభివృద్ధి లక్ష్యాల సాధనతో పాటు మలేరియాను నిర్మూలించేందుకు తగిన ప్రవర్తన మరియు పద్ధతులకు కట్టుబడి ఉంటామని ఉన్నతాధికారులు ప్రతిజ్ఞ చేశారు. మలేరియా నిర్మూలనలో ఆదర్శప్రాయమైన కృషి చేస్తున్న రాష్ట్రాలను కూడా సత్కరించారు.కేంద్ర ఆరోగ్య కార్యదర్శి శ్రీ రాజేష్ భూషణ్ ; ఎఎస్ అండ్ ఎండీ(ఎన్‌హెచ్ఎం) శ్రీ. వికాస్ షీల్ ; డాక్టర్ హర్మీత్ సింగ్ గ్రేవాల్, జేఎస్ (ఎంఓహెచ్ఎఫ్‌డబ్ల్యూ); డాక్టర్ అతుల్ గోయెల్, డైరెక్టర్ జనరల్ ఆఫ్ హెల్త్ సర్వీసెస్; డాక్టర్ సుజీత్ సింగ్, డైరెక్టర్, ఎన్‌సిడిసి; డాక్టర్ తనూ జైన్, డైరెక్టర్, ఎన్‌సివిబిడిసి; మరియు ఇతర సీనియర్ అధికారులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. భారత్‌లోని డబ్ల్యూహెచ్ఓ ప్రతినిధి డాక్టర్ రోడెరిక్ ఆఫ్రిన్ కూడా సమావేశంలో పాల్గొన్నారు.

మహారాష్ట్రలోని షోలాపూర్‌లో రూ.8,181 కోట్ల విలువైన 292 కిలోమీటర్ల మేర 10 జాతీయ రహదారి ప్రాజెక్టులను ప్రారంభించిన కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 26:కేంద్ర రోడ్డు రవాణా మరియు రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ సోమవారం మహారాష్ట్రలోని షోలాపూర్‌లో రూ.8,181 కోట్ల విలువైన 292 కిలోమీటర్ల మేర 10 జాతీయ రహదారుల ప్రాజెక్టులను ప్రారంభించారు.

షోలాపూర్ జిల్లాతో పాటు చుట్టుపక్కల ప్రాంతాలను దేశంలోని ప్రధాన రహదారులతో అనుసంధానించడానికి అవకాశం ఉన్న ఈ రోడ్డు ప్రాజెక్టులు షోలాపూర్ ప్రజల సంక్షేమం మరియు అభివృద్ధికి దోహదపడతాయని మంత్రి నితిన్ గడ్కరీ అన్నారు. నగరంలో ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించడంతోపాటు ప్రమాదాలను నివారించడం, పర్యావరణ కాలుష్యాన్ని తగ్గించేందుకు కూడా ఈ ప్రాజెక్టులు దోహదపడతాయన్నారు. షోలాపూర్ జిల్లాలోని గ్రామీణ ప్రాంతాలను నగరంతో అనుసంధానించడం మరింత సులభతరం అవుతుందన్నారు.

సిద్ధేశ్వరాలయం, అక్కల్‌కోట్, పంఢర్‌పూర్ వంటి ముఖ్యమైన ఆలయాలు ఉన్న షోలాపూర్ జిల్లాకు రోడ్ నెట్‌వర్క్‌ను బలోపేతం చేయడం ఎంతో అవసరమని గడ్కరీ అభిప్రాయపడ్డారు. ఈ అంశాలను దృష్టిలో ఉంచుకుని నిర్మించబడిన ఈ హైవే ప్రాజెక్టులు నగరంతోపాటు జిల్లాలోని ఆధ్యాత్మిక ప్రదేశాలకు చేరుకోవడాన్ని మరింత సులభతరం చేస్తాయన్నారు. అంతేకాకుండా వ్యవసాయ వస్తువుల రవాణా సాఫీగా సాగడానికి కూడా సహాయపడతాయని మంత్రి నితిన్ గడ్కరీ పేర్కొన్నారు.

షోలాపూర్ జిల్లాలో తరచుగా ఏర్పడే నీటి కొరతను తగ్గించడానికి 2016-17 నుండి భారత జాతీయ రహదారుల సంస్థ(ఎన్‌హెచ్ఏఐ) ద్వారా బుల్దానా నమూనాలో షోలాపూర్ జిల్లాలో అనేక సరస్సులను నిర్మించినట్లు మంత్రి తెలిపారు. అందుబాటులో ఉన్న పలు రిజర్వాయర్లను లోతుగా చేసి వాటి నుంచి లభించిన మట్టి, రాళ్లను రోడ్డు నిర్మాణానికి వినియోగించినట్లు తెలిపారు. దీని ద్వారా షోలాపూర్ జిల్లాలో దాదాపు 73 గ్రామాలు నీటమునిగాయని మంత్రి తెలిపారు. ఈ ప్రాంతంలో 6.478 టీఎంసీల నీటిమట్టం పెరిగి 561 హెక్టార్ల ఆయకట్టుకు సాగునీరు అందిందని, ఈ ప్రాజెక్టుల ద్వారా 2 నీటి సరఫరా పథకాలు లబ్ది పొందాయని, అంతేకాకుండా ఈ ప్రాంతంలోని 747 బావులు రీఛార్జ్ అయ్యాయని మంత్రి నితిన్ గడ్కరీ తెలిపారు.

అంగన్వాడీల సేవలు గొప్పవి: మంత్రి సత్యవతి

వరంగల్, ఏప్రిల్ 26: సీఎం కేసిఆర్ నాయకత్వంలో మహిళా సాధికారత, సంక్షేమం, సమగ్ర వికాసం కోసం చేపడుతున్న పథకాల అమలులో అంగన్వాడీ టీచర్ల పాత్ర అత్యంత కీలకమైందని రాష్ట్ర గిరిజన, స్త్రీ శిశు సంక్షేమ శాఖల మంత్రి సత్యవతి రాథోడ్ అన్నారు. సెలవులు లేకుండా, అలుపు రాకుండా అంగన్వాడీలు అందిస్తున్న సేవలు గుర్తించి ముఖ్యమంత్రి కేసిఆర్ మూడుసార్లు గౌరవ వేతనాలు పెంచారని గుర్తు చేశారు. వర్కర్లు అనకుండా టీచర్లుగా సంబోధించాలని ఆదేశాలు ఇచ్చారని, వీరి వేతనాలను పిఆర్సీలో పెట్టారని చెప్పారు.మహబూబాబాద్ జిల్లాలో ఆధునీకరించిన జిల్లా స్త్రీ, శిశు సంక్షేమ కార్యాలయాన్ని మంత్రి సత్యవతి రాథోడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి సత్యవతి రాథోడ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం మహిళల సాధికారత, సమగ్ర సేవల, రక్షణ, పోషణ, ఆరోగ్యం కోసం దేశంలోనే అత్యుత్తమంగా పనిచేస్తోందన్నారు. గిరిపోషణ, పోషణ్ అభియాన్ లో రాష్ట్రపతి, ప్రధాన మంత్రి అవార్డులు కూడా రావడం మన అంగ న్వాడీలు చేస్తున్న సేవలకు గుర్తింపు అన్నారు. దేశంలో ఎక్కడా లేని కార్యక్రమం ఆరోగ్య లక్ష్మీ పథకం అమలు చేస్తూ.. మహిళ గర్భం దాల్చినప్పట నుంచి ప్రసవించిన తర్వాత కూడా వారి సంక్షేమం కోసం తల్లితండ్రి వలె ఈ ప్రభుత్వం పాటుపడుతోందన్నారు. గిరిజన ప్రాంతాల్లో పోషకాహా రాన్ని అందించడం ద్వారా రక్తహీనతను నివారించేందుకు గిరిపోషణ అమలు చేస్తున్నామన్నారు. దీంతో పాటు ఈ బడ్జెట్ లో ప్రత్యేకంగా కేసిఆర్ న్యూట్రిషియన్ కిట్ ఇస్తున్నామని చెప్పారు. రాష్ట్రం లోని 9 జిల్లాల్లో 1,25, 000 లబ్దిదారులలో రక్తహీ నత నివారణ కోసం ఈ కిట్ అందించ నున్నామన్నారు.ఆరోగ్య పరంగా మహిళలు, శిశువులకు సలహాలు, సూచ నలు ఇవ్వడానికి అంగ న్వాడీలు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండి పనిచేస్తున్నారని తెలిపారు. కేసిఆర్ కిట్ వల్ల ప్రభుత్వ దవా ఖానాల్లో ప్రసవాలు పెరిగాయని, మాతా, శిశు మరణాలు గణనీయంగా తగ్గాయన్నారు. కళ్యాణ లక్ష్మి పథకం వల్ల బాల్య వివాహాలు తగ్గాయని, పేదింటి ఆడపిల్ల పెళ్లి తల్లిదండ్రులకు భారం కాకుండా మారిందన్నారు.

జర్నలిస్టుల సమస్యలపై సుదీర్ఘ చర్చ.. మథురలో ముగిసిన ఐజేయూ భేటీ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 26:ఉత్తర ప్రదేశ్ రాష్ట్రంలోని మథురలో రెండ్రోజులపాటు ఐజేయు జాతీయ కార్యవర్గ సమావేశాలు జరిగాయి. ఈ సమావేశాల్లో పలు కీలక అంశాలపై చర్చించారు. దేశంలోని మీడియా సంస్థలు, జర్నలిస్టుల స్థితిగతులు, భావ ప్రకటన స్వేచ్ఛను హరించే కుట్రలు, పాత్రికేయులపై దాడులు, హత్యలు తదితర అంశాలపై యూనియన్ చర్చ జరిపింది. ఈ సందర్భంగా ప్రవేశపెట్టిన పలు తీర్మానాలను సమావేశం ఏకగ్రీవంగా ఆమోదించింది. ఐజేయూ కార్యవర్గం, వివిధ రాష్ట్రాల జర్నలిస్టుల సంఘాల ప్రధాన బాధ్యులు, పాల్గొన్న ఈ సమావేశం మంగళవారం సాయంత్రం ముగిసింది.

మే 10 న జర్నలిస్టుల జాతీయ నిరసనదినం

జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం మే 10 న "జాతీయస్థాయి నిరసనదినం" పాటించాలని ఐజేయు జాతీయ కార్యవర్గ సమావేశం పిలుపు ఇచ్చింది. ఉత్తరప్రదేశ్ రాష్ట్రం మథురలోని గోవర్ధన్ ప్యాలస్ సమావేశమందిరంలో జరిగిన సమావేశాల్లో ఈ నిర్ణయం తీసుకున్నారు. దేశంలో వర్కింగ్ జర్నలిస్టులు ఎదుర్కొంటున్న వృత్తిపరమైన సమస్యలపై , ప్రభుత్వాల విధానాలపై సమావేశం లోతుగా చర్చించారు. జర్నలిస్టుల హక్కులను కాలరాయడంలో, ఎన్నోఏళ్ళుగా అమల్లో ఉన్న సదుపాయాలను రద్దు చేయడంలో కేంద్రప్రభుత్వం ముందంజ వేస్తుండగా , పలు రాష్ట్రాల ప్రభుత్వాలు కూడా అదేబాటలో పయనిస్తున్నాయని సమావేశంలో వివిధ రాష్ట్రాల ప్రతినిధులు వెల్లడించారు. వర్కింగ్ జర్నలిస్టుల సమస్యల పరిష్కారాన్ని కోరుతూ ఒక జాతీయస్థాయి ఉద్యమాన్ని చేపట్టాలని కార్యవర్గసమావేశం నిర్ణయించింది.

ఇంటింటా నిరుద్యోగం.. ఇదే ఇప్పటి నినాదం : రాహుల్

న్యూఢిల్లీ, ఏప్రిల్ 26:దేశంలోని నిరుద్యోగిత్వంపై కాంగ్రెస్ ఎంపీ రాహుల్ కేంద్రంపై మళ్లీ మండిపడ్డారు. మోదీ ఇచ్చిన అనేక మాస్టర్‌స్ట్రోక్స్‌తో దేశంలోని 45 కోట్ల మంది నిరుద్యోగులు తమ ఆశను కోల్పోవాల్సిన పరిస్థితి వచ్చిందని రాహుల్ తీవ్రంగా మండిపడ్డారు.

ఈ ఘనత వహించిన మొట్ట మొదటి ప్రధాని మోదీయే అంటూ రాహుల్ చురకలంటించారు. ప్రతి ఇంట్లో ఓ నిరుద్యోగి.. ఇంటింటా నిరుద్యోగం (హర్ ఘర్ బేరోజ్‌గారీ? ఘర్ ఘర్ బేరోజ్‌గారీ) ఇదే ఇప్పటి నినాదమని రాహుల్ ట్విట్టర్ వేదికగా దెప్పి పొడిచారు."ప్రధాని మోదీ ఇచ్చిన మాస్టర్ స్ట్రోక్స్‌తో 45 కోట్ల నిరుద్యోగులు ఉద్యోగంపై ఆశలు కోల్పోయారు. 75 సంవత్సరాల్లో ఇలా చేసిన ప్రధాని ఈయనదే. గత ఐదేళ్లలో 2.1 కోట్ల మంది ఉపాధి కోల్పోయారు. 45 కోట్ల మంది ఉద్యోగాల వెతుకులాటనే మానేశారు" అంటూ రాహుల్ ట్వీట్ చేశారు.

ఎలన్ మస్క్‌కు ఆఫర్ ఇచ్చిన కేంద్ర మంత్రి గడ్కరీ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 26:ట్విట్టర్ ఎలన్ మస్క్ చేతుల్లోకి వెళ్లిన నేపథ్యంలో ఎలన్ మస్క్‌కు కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ ఆఫర్ ఇచ్చారు. భారత్‌లో టెస్లా కార్లు తయారు చేయవచ్చంటూ ఆహ్వానం పలికారు. ఎలన్ మస్క్ టెస్లా కార్లను భారత్‌లో తయారు చేయాలనుకుంటే తమకు ఇబ్బందేమీ లేదని గడ్కరీ ప్రకటించారు.

ఇక.. ఎలన్ మస్క్ భారత్‌లో పర్యటించాలని నితిన్ గడ్కరీ కోరారు. ఎలన్ మస్క్ వచ్చి, ఇక్కడ మ్యానిఫ్యాక్చరింగ్ ప్రారంభించాలని ఆయన కోరారు. భారత్ ప్రపంచంలోనే అతిపెద్ద మార్కెట్ అని, పోర్టులు కూడా అందుబాటులో వున్నాయని గడ్కరీ వివరించారు. భారత్ నుంచి ఎగుమతులు చేయవచ్చని, అయితే? మేడిన్ చైనా టెస్లాకు మాత్రం ఛాన్స్ లేదని తేల్చి చెప్పారు.

ఎలన్ మస్క్‌ను భారత్‌కు స్వాగతిస్తున్నాం. అయితే చైనాలో తయారు చేసి, భారత్‌లో విక్రయించాలనుకుంటే మాత్రం మేం ఒప్పుకోం. మీరు భారత్‌కు రావాలి. మీకు స్వాగతం. భారత్‌లోనే మ్యానిఫ్యాక్చరింగ్ చేయాలి అని నితిన్ గడ్కరీ కోరారు.

లండన్‌లో ఘనంగా టీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ వేడుకలు

లండన్, ఏప్రిల్ 26:: ఎన్నారై టీఆర్ఎస్ సెల్ ? యూకే ఆధ్వర్యంలో టీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు లండన్‌లో ఘనంగా నిర్వహించారు. ఎన్నారై టీఆర్ఎస్ సెల్ యూకే అధ్యక్షుడు అశోక్ గౌడ్ దూసరి అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ నాయకులు, తెలంగాణ వాదులు హాజరయ్యారు. ముందుగా పార్టీ జెండాను అశోక్ గౌడ్ ఆవిష్కరించి తెలంగాణ అమరవీరులకు రెండు నిమిషాలు మౌనం పాటించారు. జయశంకర్ సార్‌కు నివాళులు అర్పించి కార్యక్రమాన్ని ప్రారంభించారు.

ఈ సందర్భంగా అశోక్ గౌడ్ మాట్లాడుతూ.. 20001లో ఆవిర్భవించిన టీఆర్ఎస్ పార్టీ ఎన్నో ఉద్యమాలు చేసి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిందన్నారు. సీఎం కేసీఆర్ ఎంతో ముందు చూపుతో తెలంగాణను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తారని ప్రశంసించారు. ఎన్నారైలంతా ముఖ్యమంత్రి కేసీఆర్ వెంటే ఉన్నారని స్పష్టం చేశారు. అవసరమైనప్పుడు వచ్చి పార్టీ గెలుపునకు కృషి చేస్తామని ప్రవాస తెలంగాణ వాదులు తెలిపారు.

కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు నవీన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి రత్నాకర్ కడుదుల, సంయుక్త కార్యదర్శులు మల్లా రెడ్డి, రమేష్ ఇస్సంపల్లి, అధికార ప్రతినిధులు రవి కుమార్ రేతినేని, రవి ప్రదీప్ పులుసు, లండన్ ఇంచార్జి నవీన్ భువనగిరి, నవీన్ మాదిరెడ్డి, ఈస్ట్ లండన్ ఇంచార్జి ప్రశాంత్ కటికనేని, మధు ఆబోతు, ప్రవాస తెలంగాణ వాదులు మట్టా రెడ్డి , గణేష్ తదితరులు పాల్గొన్నారు.

నల్లగొ

మృతుడి కుటుంబానికి పలువురి పరామర్శ

రాజన్న సిరిసిల్ల, ఏప్రిల్ 26:(నేటినిజం ప్రతినిధి): వేములవాడ అర్బన్ మండలం రుద్రవరం గ్రామానికి చెందిన బెజుగం రమేష్ (టీచర్) తండ్రి బెజుగం బానయ్య ఇటీవల మృతిచెందగా, ఆయన కుటుంబాన్ని జడ్పీటీసీ మ్యాకల రవి, ఎంపీపీ బూర వజ్రమ్మ బాబు, సర్పంచ్ ఊరడి రాంరెడ్డి, ఎఎంసి వైస్ చైర్మన్ ఊరడి ప్రవీణ్, ఉప సర్పంచ్ తాడెం శ్రీనివాస్ కు మంగళవారం పరామర్శించారు. ఈ సందర్భంగా మృతుడి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. వారి వెంట టీఆరెస్ గ్రామ శాఖ అధ్యక్షులు నడిగొట్ల హరికృష్ణ, వార్డ్ సభ్యులు బెజుగం మహేష్ తదితరులు పాల్గొన్నారు.

యెల్లా పోశెట్టికి ఘంటసాల జాతీయ అవార్డు ప్రధానం

రాజన్న సిరిసిల్ల, ఏప్రిల్ 26:(నేటినిజం ప్రతినిధి):వేములవాడ నృత్య కళానికేతన్ వ్యవస్థాపక అధ్యక్షుడు యెల్లా పోశెట్టికిఘంటసాల జాతీయ అవార్డు లభించింది. మంగళవారం ఆర్ట్ ఆఫ్ లెర్న్ ఇంగ్ కళా రంగ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు నాద మునుల రామారావు యెల్లా పోశెట్టికి ఘంటసాల జాతీయ అవార్డును ప్రదానం చేసి శాలువా కప్పి గోల్డ్ మెడల్ మెమెంటోతో ఘనంగా సత్కరించారు. 32 సంవత్సరాల నుండి కళారంగానికి యెల్లా పోశెట్టి చేస్తున్న సేవలకు అభినందించారు. ఈ కార్యక్రమంలోమధు మహేష్ శర్మ, పోలోజి రాజ్ కుమార్, జోనగోని యాదగిరి, గంగ శ్రీకాంత్, మానువాడ లక్ష్మినారాయణ, కేశన్న రాధిక, శ్రీకాంత్ శర్మ,కై రాధిక, సావనపెల్లి శ్రీనివాస్, మామిండ్ల సత్తయ్య, భాస్వంత్ శర్మ, కూర దేవయ్య, బెంద్రం తిరుపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జెడ్పి చైర్మన్ అరుణను సన్మానించిన జోగినిపల్లి రవీందర్ రావు

రాజన్న సిరిసిల్ల, ఏప్రిల్ 26:(నేటినిజం ప్రతినిధి):జాతీయ స్థాయిలో ఉత్తమ జిల్లా ప్రజాపరిషత్ పురస్కారం అందుకున్న జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ న్యాలకొండ అరుణ- రాఘవరెడ్డిని మంగళవారంటీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు జోగినిపల్లి రవీందర్ రావు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జెడ్పి చైర్మన్ గా న్యాలకొండ అరుణ చేస్తున్న సేవలకు గాను జాతీయ స్థాయిలో గుర్తింపు లభించడం అభినందనీయమన్నారు. వారి వెంట బోయినిపల్లి మండల తెరాస నాయకులు ఉన్నారు.

ఏఎంసి వైస్ చైర్మన్ జగన్ మృతి పట్ల మంత్రి కేటీఆర్ నివాళి

రాజన్న సిరిసిల్ల, ఏప్రిల్ 26:(నేటినిజం ప్రతినిధి):వీర్నపల్లి గ్రామానికి చెందిన టీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, రాచర్ల బొప్పాపూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బోడ జగన్ హైదరాబాదులోని హాస్పిటల్లో చికిత్స పొందుతూ మంగళవారం ఉదయం మృతి చెందాడు. విషయం తెలిసిన వెంటనే స్పందించిన మంత్రి కేటీఆర్ హుటహుటిన హాస్పిటల్ చేరుకొని జగన్ భౌతిక కాయానికి నివాళి అర్పించారు. మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించారు. దగ్గరుండి మృతదేహం స్వగ్రామం పంపించేందుకు అంబులెన్స్, మరియు కుటుంబీకులు వెళ్ళేందుకు వాహనాలను ఏర్పాటు చేశారు.కుటుంబీకుల వెంట వీర్నపల్లికి తన పీఏ మహేందర్ రెడ్డిని పంపించారు. అంత్యక్రియలకు అన్ని ఏర్పాట్లు చేయాలని పార్టీ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్యను ఆదేశించారు.

ఎలన్ మస్క్ మంచోడు.. నేను మాత్రం ట్విట్టర్‌లోకి రాను : డోనాల్డ్ ట్రంప్

న్యూఢిల్లీ, ఏప్రిల్ 26:అమెరికా మాజీ అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ట్విట్టర్ ఖాతాను తిరిగి పునరుద్ధరించాలని రిపబ్లికన్లు కోరారు. ట్విట్టర్ ఎలన్ మస్క్ చేతిలోకి వెళ్లిన సందర్భంగా?. ఇదే సరైన తరుణమని, ఆయన ఖాతాను తిరిగి పునరుద్ధరించాలని ట్విట్టర్ వేదికగా రిపబ్లికన్లు కోరారు. అమెరికా అధ్యక్షుడిగా ఉన్న రోజుల్లో డోనాల్డ్ ట్రంప్ చేసిన ట్వీట్లు హింసను ప్రేరేపించే విధంగా ఉన్నాయని, అందుకే శాశ్వతంగా ఆయన ట్విట్టర్‌ను మూసేస్తున్నట్లు ట్విట్టర్ ప్రకటించిన విషయం తెలిసిందే.ట్విట్టర్ సామాజిక మాధ్యమాన్ని స్పేస్ఎక్స్ అధినేత ఎలాన్ మస్క్ కొనుగోలు చేశారు. కొన్ని రోజుల క్రితమే ఈయన ఈ సంస్థలో 9.2 శాతం వాటా కొనుగోలు చేశారు. ఇకపై మొత్తాన్నీ తన ఆధీనంలోకి తీసుకున్నట్లు ప్రకటించారు.

ఈ నేపథ్యంలోనే ట్రంప్ ట్విట్టర్ ఖాతాను తిరిగి పునరుద్ధరించాలని రిపబ్లికన్లు డిమాండ్ చేస్తున్నారు.అయితే ట్విట్టర్ ఇప్పుడు ఎలాన్ మస్క్ చేతిలోకి వెళ్లిపోయినందున ట్రంప్ ట్విట్టర్ ఖాతాను తిరిగి పునరుద్ధరిస్తారని జోరుగా ప్రచారం జరుగుతోంది. అయితే.. దీనిపై ట్రంప్ స్వయంగా సమాధానమిచ్చారు. తాను తిరిగి ట్విట్టర్‌లో ఖాతాను తెరవనని ప్రకటించారు. ఎలన్ మస్క్ చాలా మంచివారని, అందులో అనుమానం లేదని, అయితే తాను మాత్రం తిరిగి ట్విట్టర్ ఖాతాను తెరిచేది లేదని స్పష్టం చేశారు.ఓ అంతర్జాతీయ మీడియా సంస్థతో ట్రంప్ మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తిరిగి ట్విట్టర్ ఖాతా తెరిచేది లేదు. ట్రుథ్ సోషల్‌లోనే వుంటా. ఎలన్ మస్క్ ట్విట్టర్‌ను మెరుగుపరుస్తారని ఆశిస్తున్నా. అందుకే కొనుగోలు చేశారని అనుకుంటున్నా. ఆయన చాలా మంచోడు. నేను మాత్రం ట్రుథ్ సోషల్‌లోనే వుంటా అంటూ ట్రంప్ చెప్పుకొచ్చారు.

శివగిరి తీర్థయాత్ర 90వ వార్షికోత్సవం మరియు బ్రహ్మ విద్యాలయ యొక్క స్వర్ణోత్సవం ప్రారంభోత్సవంలో పాలుపంచుకొన్న ప్రధాన మంత్రి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 26:"శ్రీ నారాయణ గురు కులవాదం పేరిట కొనసాగుతూ ఉన్నటువంటి పక్షపాతాని కి వ్యతిరేకం గా ఒక తార్కికమైనటువంటి మరియు ఆచరణాత్మకమైనటువంటి యుద్ధాన్ని చేశారు. ప్రస్తుతం నారాయణ గురు గారి కి చెందిన అదే ప్రేరణ తో దేశం పేదల కు, అణగారిన వర్గాల వారికి, వెనుకబడిన వర్గాల వారికి సేవలను చేస్తూ, మరి వారికి వారి యొక్క హక్కుల ను ఇచ్చివేస్తున్నది"

"శ్రీ నారాయణ గురు ఒక విప్లవాత్మక ఆలోచనపరుడు, ఆచరణశీల సంస్కరణవాది కూడాను"

"మనం సమాజాన్ని సంస్కరించే బాట లో నడచి ముందుకు పోతుంటే, అప్పుడు సమాజం లో సైతం స్వీయ మెరుగుదల తాలూకు శక్తి ఒకటి మేల్కొంటుంది; 'బేటీ బచావో, బేటీ పఢావో' దీనికి ఒక ఉదాహరణ గా ఉంది"

ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ శివగిరి తీర్థయాత్ర 90వ వార్షికోత్సవం మరియు బ్రహ్మ విద్యాలయ స్వర్ణోత్సవం సందర్భం లో ఏడాది పొడవునా నిర్వహించేటటువంటి సంయుక్త ఉత్సవానికి సంబంధించి ఈ రోజున 7, లోక్ కళ్యాణ్ మార్గ్ లో జరిగిన ప్రారంభోత్సవం లో పాలుపంచుకొన్నారు. ఏడాది పొడవునా సాగేటటువంటి సంయుక్త ఉత్సవానికి సూచకం గా ఒక గుర్తింపు చిహ్నాన్ని కూడా ఆయన ఆవిష్కరించారు. శివగిరి తీర్థయాత్ర, ఇంకా బ్రహ్మ విద్యాలయం.. ఈ రెండూ కూడా మహా సామాజిక సంస్కరణవాది శ్రీ నారాయణ గురు యొక్క అనుగ్రహం తో మరియు మార్గదర్శకత్వం తో ప్రారంభం అయ్యాయి. ఈ కార్యక్రమం లో పాల్గొన్న వారి లో శివగిరి మఠాని కి చెందిన ఆధ్యాత్మిక నేత లు, భక్తుల కు తోడు కేంద్ర మంత్రులు శ్రీయుతులు రాజీవ్ చంద్రశేఖర్, వి. మురళీధరన్ ఉన్నారు.

సాధువుల ను తన నివాసం లోకి స్వాగతం పలికినందుకు గాను ప్రధాన మంత్రి తన ప్రసన్నత ను వ్యక్తం చేశారు. కొన్ని సంవత్సరాలు గా శివగిరి మఠం యొక్క సాధువుల ను మరియు భక్తుల ను కలుసుకోవడాన్ని గురించి, మరి అలాగే ఆయా భేటీ ల ద్వారా తనలో ఎల్లప్పుడూ ఉత్సాహం నిండిపోవడాన్ని గురించి ఆయన గుర్తు కు తెచ్చుకొన్నారు. ఉత్తరాఖండ్-కేదార్ నాథ్ దుర్ఘటన జరిగినప్పుడు కేంద్రం లో కాంగ్రెస్ ప్రభుత్వం, రక్షణ మంత్రి పదవి లో కేరళ కు చెందిన వ్యక్తి ఉన్నప్పటికి శివగిరి మఠం యొక్క సాధువుల కు సాయపడవలసిందంటూ ఆ మఠం అప్పట్లో గుజరాత్ ముఖ్యమంత్రి గా ఉన్న తన ను కోరినటువంటి సంగతి ని ప్రధాన మంత్రి గుర్తు కు తెచ్చుకొన్నారు. ఈ విశేషమైన అధికారాన్ని తనకు కట్టబెట్టిన విషయాన్ని తాను ఎన్నటికీ మరచిపోనని ప్రధాన మంత్రి అన్నారు.

శివగిరి తీర్థయాత్ర యొక్క 90వ వార్షికోత్సవం మరియు బ్రహ్మ విద్యాలయం యొక్క స్వర్ణోత్సవం తాలూకు ఉత్సవాలు ఆయా సంస్థ ల ప్రస్థానాని కి మాత్రమే పరిమితం కావు. ఈ సందర్భం "వేరు వేరు కాలాల లో భిన్నమైన మాధ్యమాల ద్వారా ముందుకు సాగిపోతున్నటువంటి భారతదేశం యొక్క అమరమైన ప్రయాణం కూడాను" అని ఆయన అన్నారు. అది వారాణసీ లో శివుని నగరం కావచ్చు, లేదా వర్ కలా లోని శివగిరి కావచ్చు, భారతదేశం లోని ప్రతి ఒక్క శక్తి కేంద్రం మన భారతీయులందరి జీవనాల లో ఓ ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకొంది. ఈ ప్రదేశాలు ఒక్క తీర్థయాత్ర స్థలాలే కావు, అవి ఒక్క నమ్మకాని కి చెందిన కేంద్రాలు మాత్రమే కావు, అవి 'ఏక్ భారత్, శ్రేష్ఠ భారత్' భావన తాలూకు జాగృత సంస్థలు కూడా" అని ఆయన అన్నారు.

అనేక దేశాలు మరియు నాగరకత లు వాటి ధర్మం దారి నుంచి తప్పిపోయినప్పుడు ఆధ్యాత్మ స్థానాన్ని భౌతిక వాదం ఆక్రమించింది అని ప్రధాన మంత్రి అన్నారు. మన భారతదేశం లో మునులు మరియు గురువులు ఎల్లప్పుడు మన ఆలోచనల ను పరిశుద్ధం చేస్తూ, మన ప్రవర్తన కు మెరుగులు పెట్టారు అని ప్రధాన మంత్రి అన్నారు. శ్రీ నారాయణ గురు ఆధునికత్వాన్ని గురించి మాట్లాడారు. అయితే ఆయన భారతీయ సంస్కృతి ని, భారతీయ విలువల ను కూడా సుసంపన్నం చేశారు అని ప్రధాన మంత్రి అన్నారు. ఆయన విద్య గురించి, విజ్ఞాన శాస్త్రం గురించి మాట్లాడారు. అయితే, ధర్మం యొక్క వైభవాన్ని ఇనుమడింపజేయకుండా ఉండిపోలేదు అని ప్రధాన మంత్రి అన్నారు. మూస పద్ధతి కి వ్యతిరేకంగా, దురాచారాల కు వ్యతిరేకం గా శ్రీ నారయణ గురు ప్రచారం చేశారు. భారతదేశం దాని వాస్తవికత ను గురించి తెలుసుకొనేటట్లు ఆయన చేశారు అని ప్రధాన మంత్రి అన్నారు. కులవాదం పేరుతో సాగుతూ వచ్చిన విచక్షణ కు వ్యతిరేకం గా ఆయన ఒక తర్కబద్ధమైనటువంటి మరియు ఆచరణాత్మకమైనటువంటి పోరు ను సలిపారు. "ప్రస్తుతం అదే ప్రేరణ తో దేశం పేదల కు, అణగారిన వర్గాల కు, వెనుకబడిన వర్గాల కు సేవలు అందిస్తూ వారి హక్కుల ను వారికి ఇస్తోంది." అని ప్రధాన మంత్రి అన్నారు. దేశం 'సబ్ కా సాథ్, సబ్ కా వికాస్, సబ్ కా విశ్వాస్, ఇంకా సబ్ కా ప్రయాస్' మంత్రాన్ని వల్లిస్తూ సాగిపోతోంది అని ప్రధాన మంత్రి అన్నారు.

శ్రీ నారాయణ గురు ను విప్లవాత్మక ఆలోచనపరుని గా, మరి అలాగే ఆచరణ సాధ్యమైన సంస్కరణల ను ప్రవేశపెట్టిన వ్యక్తి గా ప్రధాన మంత్రి పేర్కొంటూ, గురువు గారు ఎల్లప్పుడు చర్చ తాలూకు ఔచిత్యాన్ని అవలంబించారు. ఇతరుల దృష్టి కోణాన్ని అర్థం చేసుకోవడాని కి ఎల్లవేళలా యత్నించారు. మరి, అవతలి వ్యక్తి తో కలసి పని చేయడం ద్వారా తన దృష్టి కోణాన్ని చాటిచెప్పడాని కి ప్రయాస పడ్డారు అని ప్రధాన మంత్రి వివరించారు. ఆయన సమాజం లో ఎటువంటి వాతావరణాన్ని ఏర్పాటు చేయాలి అని అనుకున్నారు అంటే దాని తో సమాజం తనంత తాను స్వయం మెరుగుదల దిశ లోకి అడుగు పెట్టింది అని ప్రధాన మంత్రి అన్నారు. మనం ఎప్పుడైతే సమాజాన్ని సంస్కరించాలి అనేటటువంటి ఒక దారి లో నడవటం మొదలు పెట్టామో అప్పుడు సమాజం లో కూడా స్వీయ మెరుగుదల సంబంధి శక్తి జాగృతం అవుతుంది అని ప్రధాన మంత్రి వివరించారు. ఇటీవలి కాలం లో 'బేటీ బచావో, బేటీ పఢావో' ప్రచార కార్యక్రమాన్ని సంఘం స్వీకరించిన ఉదాహరణ ను గురించి ఆయన ప్రస్తావించి ఒక సరి అయినటువంటి వాతావరణాన్ని ఏర్పరచడాని కి ప్రభుత్వం చొరవ తీసుకొంటే తద్వారా స్థితిగతులు వేగవంతం గా మెరుగయ్యాయి అని ఆయన చెప్పారు.

భారతీయుల లో ఒకరు గా మనకు ఒకే ఒక కులం ఉన్నది. అది భారతీయత అని ప్రధాన మంత్రి అన్నారు. మనకు ఒకే ధర్మం ఉంది అది కర్తవ్యం మరియు సేవా ధర్మం. మనకు ఒకే దైవం ఉంది, ఆ దైవం భరత మాత అని ప్రధాన మంత్రి అన్నారు. శ్రీ నారాయణ గురు ఉద్బోధించిన 'ఒక కులం, ఒక ధర్మం, ఒక దైవం' అనే సందేశం మన దేశభక్తి వాదాని కి ఒక ఆధ్యాత్మికమైనటువంటి పార్శ్వాన్ని జోడించింది అని కూడా ప్రధాన మంత్రి అన్నారు. "ఏకతాటి మీద నిలచిన భారతీయుల కు ప్రపంచం లోని ఏ లక్ష్యం అయినా అసాధ్యం కాదు అనే సంగతి ని మనమందరం ఎరుగుదుము" అని ఆయన అన్నారు.

'ఆజాదీకా అమృత్ మహోత్సవ్' ను జరుపుకొంటున్న ప్రస్తుత కాలం లో ప్రధాన మంత్రి స్వాతంత్ర్య పోరాటం తాలూకు తన విశ్లేషణ ను మరొక్క సారి పేర్కొన్నారు. ఆయన చెప్పిన ప్రకారం స్వాతంత్ర్య పోరాటం లో ఆధ్యాత్మికమైన పునాది ఎల్లప్పటికీ ఉంది. "మన స్వాతంత్ర్య పోరాటం నిరసన ను వ్యక్తం చేయడానికో, రాజకీయ వ్యూహాల ను అమలు పరచడానికో ఎన్నడూ పరిమితం అయింది కాదు. అది బానిసత్వం యొక్క సంకెళ్ళ ను తెంచుకోవడాని కి జరిగిన పోరాటమే అయినప్పటి కీ, ఒక స్వాతంత్ర్య దేశం గా మనం ఏ విధం గా నడుచుకోబోతున్నాం అనే దార్శనికత ను కూడా ఆ పోరాటం కలిగి వున్నది; అది ఎటువంటిది అంటే మనం దేనిని వ్యతిరేకిస్తున్నాం అనేది ఒక్కటే ముఖ్యం కాక మనం దేని కోసం నిలబడ్డాం అనేది ఎంతో ముఖ్యమైనటువంటి విషయం అనే మాదిరి గా" అని ప్రధాన మంత్రి అన్నారు.

స్వాతంత్ర్య పోరాటం లో మేరు సమానులు అనదగినటువంటి వారెందరో శ్రీ నారాయణ గురు తో మహత్తర సమావేశాలలో పాల్గొన్నారని ప్రధాన మంత్రి గుర్తు కు తెచ్చారు. గురుదేవులు రబీంద్రనాథ్ టాగోర్, గాంధీ జీ, స్వామి వివేకనంద, ఇంకా ఇతర ప్రముఖులు శ్రీ నారాయణ గురు తో వేరు వేరు సందర్భాల లో భేటీ అయ్యారు. మరి ఆ సమావేశాల లో భారతదేశం యొక్క పునర్ నిర్మాణాని కి బీజాలు పడ్డాయి. వాటి తాలూకు ఫలితాలే ఈ రోజు న భారతదేశం లో మరియు దేశ ప్రజల 75 ఏళ్ళ యాత్ర లో కనుపిస్తున్నాయి అని ప్రధాన మంత్రి అన్నారు. పది సంవత్సరాల లో శివగిరి తీర్థయాత్ర మరియు ఇరవై అయిదేళ్ల లో భారతదేశాని కి స్వాతంత్ర్యం సిద్ధించడం.. ఈ రెండు ఘటనలు వాటి శతాబ్ది ఉత్సవాలను జరుపుకోబోతున్నాయి. ఈ సందర్భం లో మన కార్యసాధన ఇంకా మన దృష్టికోణం అనేవి ప్రపంచ స్థాయి ని సంతరించుకోవలసి ఉంది అని ఆయన అన్నారు.

శివగిరి తీర్థయాత్ర ను తిరువనంతపురం లోని శివగిరి లో ప్రతి సంవత్సరం లో డిసెంబర్ నెల 30వ తేదీ మొదలుకొని జనవరి 1వ తేదీ వరకు మూడు రోజుల పాటు నిర్వహిస్తూ వస్తున్నారు. శ్రీ నారాయణ గురు చెప్పిన ప్రకారం, తీర్థయాత్ర యొక్క ఉద్దేశ్యం ప్రజల లో విస్తృత జ్ఞానాన్ని ప్రసరింపచేయడం మరియు వారి సమగ్ర అభివృద్ధి కి, సమృద్ధి కి తోడ్పడడమూను. ఈ కారణం గా ఈ తీర్థ యాత్ర ఎనిమిది అంశాల పైన శ్రద్ధ వహిస్తుంది. ఆ ఎనిమిది విషయాలు ఏవేవి అంటే అవి విద్య, స్వచ్ఛత, ధర్మపరాయణత్వం, చేతివృత్తులు, వ్యాపారం, ఇంకా వాణిజ్యం, వ్యవసాయం, విజ్ఞానశాస్త్రం మరియు సాంకేతిక విజ్ఞానం లతో పాటు సంఘటిత ప్రయాస లు అనేవే.

కొద్ది మంది భక్తుల తో 1933వ సంవత్సరం లో ఈ తీర్థయాత్ర ను మొదలు పెట్టడం జరిగింది. ప్రస్తుతం దక్షిణ భారతదేశం లో ప్రస్తుతం ఇది ప్రధానమైన కార్యక్రమాల లో ఒకటి గా మారిపోయింది. ప్రతి సంవత్సరం లో ప్రపంచ వ్యాప్తం గా లక్షల కొద్దీ భక్త జనులు వారు ఏ కులం, ఏ వర్గం, ఏ ధర్మం మరియు ఏ భాష కు చెందిన వారు అనే వాటికి అతీతం గా తీర్థయాత్ర లో పాల్గొనడం కోసం శివగిరి కి తరలి వస్తున్నారు.

అన్ని ధర్మాల సిద్ధాంతాలను సమానమైన విధం గా నేర్పించాలని శ్రీ నారాయణ గురు తలచారు. ఈ దృష్టికోణాన్ని సాకారం చేయడం కోసం శివగిరి లో బ్రహ్మ విద్యాలయాన్ని స్థాపించడమైంది. బ్రహ్మ విద్యాలయ లో శ్రీ నారాయణ గురు యొక్క కార్యాలు, ప్రపంచం లోని అన్ని ప్రధాన ధర్మాల గ్రంథాలు సహా భారతీయ తత్వశాస్త్రం పై 7 సంవత్సరాల పాఠ్యక్రమాన్ని బోధించడం జరుగుతున్నది.

టీఆరెస్ ఆవిర్భావ దినోత్సవం రోజున ప్రతీ వార్డులో గులాబీ జెండా ఎగురవేత -టీఆరెస్ పట్టణాధ్యక్షుడు పుల్కం రాజు

రాజన్న సిరిసిల్ల, ఏప్రిల్ 26:(నేటినిజం ప్రతినిధి): వేములవాడ పట్టణంలోని సంగీత నిలయంలో మంగళవారం టీఆరెస్ పార్టీ సమావేశాన్ని పట్టణ అధ్యక్షుడు పుల్కం రాజు అధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశంలో ఈ నెల 27న జరగనున్న తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ప్రతీ వార్డులో టీఆరెస్ పార్టీ జెండాను ఎగురవేయాలని ప్రణాళిక రచించారు. ఇందులో గ్రామ కమిటీ అధ్యక్షులు, వార్డు అధ్యక్షులతో కలిసి ప్రతి జెండా గద్దెలను ముందుగా చూసు కోవాలని,కొత్తగా రంగులు వేసి , జెండా చుట్టూ శుభ్రము చేయించి అలంకరణ చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పట్టణ సెస్ డైరెక్టర్ పోలాస నరేందర్, కౌన్సిలర్లు నారాల శేఖర్, బింగి మాహేష్, సిరిగిరి చందు, మారం కూమార్, కోఅప్షన్ సభ్యులు కట్కూరి శ్రీనివాస్, బాబున్, మార్కెట్ కమిటీ సభ్యులు ఫీర్ మాహ్మద్, పట్టణ ప్రధాన కార్యదర్శి కందులు క్రాంతి, నాయకులు రాపెల్లి శ్రీధర్, సలీం, నీరటీ మల్లేశం, రేగుల రాజేశం, పెంట బాబు, సత్తిరెడ్డీ, టైలర్ శ్రీనివాస్, గడ్డమిది రాజు, వార్డు అధ్యక్షులు సతీష్ రెడ్డి, అనిల్, కాసర్ల శ్రీనివాస్, జడల చిన్న శ్రీనివాస్, యువజన నాయకులు రాము, ఇబ్రహీమ్, రఫీక్, మహేందర్, దమ్మ భాస్కర్ తదితరుల పాల్గొన్నారు.

వాటి వినియోగాన్ని మరింత విస్తృతం చేస్తాం : మంత్రి నిరంజన్ రెడ్డి

మహబూబ్ నగర్, ఏప్రిల్ 26:: రైతు వేదికల వినియోగాన్ని విస్తృతం చేయనున్నట్లు వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి తెలిపారు. మంగళవారం ఆయన ఎక్సైజ్ శాఖ మంత్రి శ్రీనివాస్ గౌడ్తో కలిసి అడ్డాకుల మండల కేంద్రంలో రూ. 22 లక్షల వ్యయంతో నిర్మించిన రైతు వేదికను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్ర వ్యాప్తంగా గత ఏడాదిన్నర కాలం నుంచి రైతు వేదికలు వినియోగంలో ఉన్నాయన్నారు.

రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 2,603 రైతు వేదికలను పూర్తి చేశామని, రైతు వేదికలు రైతులకు శిక్షణా వేదికలుగా పని చేస్తున్నాయని అన్నారు. క్షేత్రస్థాయిలో రైతులకు శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నామని, త్వరలోనే ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా రైతులకు శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేయనున్నట్లు మంత్రి వెల్లడించార. రైతు వేదికలను శాశ్వత వేదికలుగా వినియోగించడమే కాకుండా, నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకోవడం ద్వారా రైతులకు కొత్త కొత్త పద్ధతులు సాగు యాజమాన్యం తదితర విషయాలపై అవగాహన కల్పిస్తామన్నారు.

మంత్రి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన తర్వాత రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజల సంక్షేమానికి కృషి చేస్తున్నదని, తెలంగాణలో లబ్ధి పొందని కుటుంబమే లేదని అన్నారు .ఇప్పటి వరకు రాష్ట్రం ఎంతో అభివృద్ధి సాధించిందని, భవిష్యత్తులో ఇంకా అభివృద్ధి సాధిస్తుందని తెలిపారు .

అనంతరం మంత్రులు స్థానిక ఉన్నత పాఠశాలలో మన ఊరు- మనబడి పనులకు శంకుస్థాపన చేశారు. యాదవ కమ్యూనిటీ హాల్ ను, పల్లె ప్రకృతి వనాన్ని, మండల పరిషత్ కార్యాలయంలో నూతనంగా నిర్మించిన సమావేశ మందిరాన్ని ప్రారంభించారు.

కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్ పర్సన్ స్వర్ణ, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్, జిల్లా రైతు బంధు కోఆర్డినేటర్ గోపాల్ యాదవ్, దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర రెడ్డి, ఎంపీపీ నాగార్జున రెడ్డి, జడ్పీటీసీ రాజశేఖర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

త్వరలోనే పాపికొండలు బోటింగ్ ప్రారంభిస్తాం: మంత్రి రోజా

అమరావతి, ఏప్రిల్ 26:పాపికొండలు బోటింగ్ త్వరలోనే ప్రారంభిస్తామని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రి రోజా తెలిపారు. మంగళవారం బోధిసిరి బోట్‌ను పున:ప్రారంభించిన ఆమె మీడియాతో మాట్లాడుతూ.. కరోనా కారణంగా పర్యాటక శాఖ అదాయం తగ్గిందని తెలిపారు. బోటు ప్రమాదాలు జరగకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు. 9 ప్రాంతాల్లో కంట్రోల్‌రూమ్ ల ద్వారా బోట్ లను మానిటర్ చేస్తున్నామని చెప్పారు.

తిరుపతి రుయా ఘటనపై ప్రభుత్వం సీరియస్ : ఆర్ఎంవో సస్పెండ్

తిరుపతి,ఏప్రిల్ 26: తిరుపతి రుయా ఘటనపై ప్రభుత్వం సీరియస్ అయ్యింది. ఈ ఘటనపై ఎంపి గురుమూర్తి కలెక్టర్ తో మాట్లాడారు. రుయా ఆర్ఎంవో ను కలెక్టర్ సస్పెండ్ చేశారు. అలాగే రుయా సూపరింటెండెంట్ భారతికి షోకాజ్ నోటీసు జారీ చేశారు. నలుగురు ప్రైవేట్ అంబులెన్స్ డ్రైవర్లపై క్రిమినల్ కేసులు నమోదు చేశారు. అంబులెన్స్ ఫ్రీ ఫెయిడ్ ట్యాక్స్ ధరలు నిర్ణయించడానికి ఆర్డీవో, డీఎంహెచ్ వో, డీఎస్పీతో ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేశారు.

ప్రీ రిక్రూట్‌మెంట్ ట్రైనింగ్‌కు విశేష స్పందన

హైదరాబాద్, ఏప్రిల్ 26: తెలంగాణ ప్రభుత్వం వేలాది ఉద్యోగాలు ప్రకటించిన తరుణంలో అభ్యర్థులకు సిటీ పోలీసు యంత్రాంగం అందిస్తున్న ఉచిత శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని వెస్ట్ జోన్ డీసీపీ జోయల్ డెవిస్ పిలుపునిచ్చారు. సోమవారం యూసఫ్‌గూడ కోట్ల విజయభాసర్ రెడ్డి ఇండోర్ స్టేడియంలో వెస్ట్ జోన్ పోలీసులు 90 రోజుల వ్యవధిలో నిర్వహించనున్న ఉచిత శిక్షణ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఉద్యోగ సాధనకు ఎన్నో వ్యయప్రయాసలు పడేవారని అన్నారు. ఆర్థికంగా వెనుకబడిన వారికి ఈ ఉచిత శిక్షణ ఎంతో దోహదపడుతుందని చెప్పారు.

హైదరాబాద్ సిటీ పోలీస్ ఆధ్వర్యంలో వెస్ట్ జోన్ పోలీసులు నిర్వహించిన ప్రీ రిక్రూట్‌మెంట్ ట్రైనింగ్‌కు వందలాది మంది నిరుద్యోగులు ఉత్సాహంగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ, ప్రీ రిక్రూట్‌మెంట్ ట్రైనింగ్ కోఆర్డినేటర్ మధుకర్ స్వామి, అడిషనల్ డీసీపీలు సిద్దిఖీ, సుదర్శన్, సతీశ్, శివమారుతి, భాగ్య కిరణ్ ఇనిస్టిట్యూషన్స్ డైరెక్టర్ భాగ్య కిరణ్, చరిత, ప్రియదర్శిని, మోటీవేషనల్ స్పీకర్ అఖిల రాజేందర్, ప్రముఖ గాయకుడు లక్ష్మణ్ సాయి, వెస్ట్‌జోన్ పోలీసులు పాల్గొన్నారు.

ఉస్మానియా యూనివర్సిటీలో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సివిల్ సర్వీసెస్ అకాడమీ కేంద్రం సోమవారం ఆర్ట్స్ కాలేజీలో ప్రారంభమైంది. ఈ ఉచిత కోచింగ్‌కు విద్యార్థుల నుంచి విశేష స్పందన లభించింది. గంట ముందుగా వచ్చినా సీటుదొరక్కపోవడంతో హాల్ బయట ఉండే క్లాస్‌లు వింటూ నోట్స్ రాసుకున్నారు.

కిషన్‌రెడ్డి వాస్తవ విషయాలు చెప్పాలి: బాల్క సుమన్

హైదరాబాద్, ఏప్రిల్ 26: కిషన్‌రెడ్డి సింగరేణి కార్మికులకు వాస్తవ విషయాలు చెప్పాలని ప్రభుత్వ విప్ బాల్క సుమన్ అన్నారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. "4 బొగ్గు బ్లాకులను కేంద్రం వేలం వేస్తే ముఖ్యమంత్రి కేసీఆర్ అమ్మొద్దని లేఖ రాశారు.

ఈ విషయంపై మంత్రి కేటీఆర్ కేంద్ర మంత్రికి లేఖ రాశారు.సింగరేణి పరిధిలో ఉన్న బొగ్గు బ్లాకులను అమ్మొద్దని కోరాం అయిన కేంద్రం దున్నపోతు మీద వాన పడ్డట్టు వ్యవహరిస్తోంది. కేంద్రం మీద ఒత్తిడి తీసుకురావాల్సిన కిషన్‌రెడ